వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 18, జూన్ 2024 16 పేజీలు


# పోలీస్ అధికారుల బదిలీలు




వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా షేక్ సలీమా ఐపీఎస్

జనగామ డిసిపిగా రాజమహేంద్ర నాయక్

2లో..

# మెక్కుబడిగానే!

## తూతూ మంత్రంగా బడిబాట..



2 లో..

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్..
- పదోన్నతులు, బదిలీల ప్రక్రియతో బిజీబిజీ
- కరువైన పర్యవేక్షణ
- అడ్మిషన్లు శూన్యం
- హైస్కూళ్లకు ప్రైమరీ పాఠశాలల విద్యార్థులే ఆధారం

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట తూతూ మంత్రంగా కొనసాగుతుంది. ఈనెల 6 నుంచి 19వ తేదీ వరకు బడిబాట నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరవుతున్నాయి. ప్రతీ రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నవి. ఆశించిన స్థాయిలో అడ్మిషన్లు జరుగడం లేదు. పర్యవేక్షణ కరువైంది. ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతుల, బదిలీల ప్రక్రియలో జిల్లా విద్యాశాఖాధికారులు బిజీ బిజీ కావడంతో బడిబాటను కొనసాగిస్తున్నారా..? లేదా..? అని చూసేవారు కరువైనారు.

**పెరగని అడ్మిషన్లు..**

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకే ప్రభుత్వం బడిబాటను చేపట్టింది. అయితే ఈ బడిబాటలో అడ్మిషన్ల సంఖ్య పెరగడం లేదు. బడిబాట సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసినప్పటికీ.. తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో చేర్చేందుకు సుముఖతను చూపెట్టకపోవడం గమనార్హం.

# కంటతడి పెట్టిస్తున్న ఉల్లిధర



- గుబులు పుట్టిస్తున్న టమాట
- ఒక్కసారిగా పెరిగిన కూరగాయల ధరలు
- అందుబాటులోని నిత్యవసరాల ధరలు
- ఆందోళన చెందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

2 లో..

**పోచమ్మ మైదాన్,ప్రభాతవార్త :**
సామాన్య ప్రజలకు అందనంత దూరంలో నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వారు కొనలేని పరిస్థితుల్లో కూరగాయ ధరలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఏదైతే రోజువారి అవసరం ఉంటుందో దానిని కొంతమంది దళారులు మార్కెటల్లోకి రాకుండా బ్లాక్ చేసి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. ఉదాహరణకు ఎల్లిగడ్డ, అల్లం, ఆలుగడ్డ, ఉల్లిగడ్డలాంటి నిత్యావసర సరుకులను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి వాటిని బ్లాక్ చేయడం ద్వారా అమాంతం ధరలకు రెక్కలు వచ్చి వెంటనే మార్కెట్లో అధిక రేట్లతో విక్రయిస్తుంటారు.

## నిరుద్యోగులు మెగా జాబ్ మేళాను

# సద్వినియోగం చేసుకోవాలి

- జాబ్ మేళాలో 58 కంపెనీలు హాజరు
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. సీతక్క



**ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. ఈ సందర్భంగా ములుగు క్యాంప్ ఆఫీస్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి

16లో..

# కంటతడి పెట్టిస్తున్న ఉల్లిధర

మొదటి పేజీ తరువాయి

గత కొద్ది రోజుల క్రితం 20 నుంచి 30 రూపాయల మధ్య ఉన్న ఉల్లిగడ్డలు ఒక్కసారిగా 40 రూపాయల నుంచి 50 రూపాయల వరకు పెరిగిపోయింది. టమాటా కొద్ది రోజుల క్రితం 30 రూపాయల వరకు ఉన్న ధర ప్రస్తుతం 50 నుంచి 70 వరకు పెరిగింది. దీంతో సామాన్యులు ఉల్లిగడ్డ, టమాట కొని తినలేని పరిస్థితి నెలకొంది. వీటితోపాటు ఆటు కూరగాయల ధరలు కూడా ఒక్కసారిగా పెరిగిపోయాయి. కొద్ది రోజుల క్రితం 40 లోపు ఉన్న కూరగాయల ధరలు అన్ని ప్రస్తుతం 60 రూపాయల వరకు పెరిగి పోయాయి. రోజూ కష్టం చేసుకుని 500 నుంచి 600 సంపాదించే కూలీలు 100 రూపాయలు కూరగాయలకే పెట్టే పరిస్థితి ఏర్పడింది. రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కూలీలు కడుపు నిండా భోజనం చేయాలంటే కూరగాయల ధరలు చూసి తిండి కూడా తినలేని పరిస్థితులు ఉన్నాయి. ఆకు కూరల ధరలు కూడా అందనంత ఎత్తులో పెరిగాయి.

కొత్తిమీర పది రూపాయలకు గతంలో పెద్దకట్ట ఇచ్చే వారు. ప్రస్తుతం గ్రామల్లో తూకం వేసి ఇస్తున్నారు. కూరగాయల సాగు తగ్గడంతో ధరలు ఒక్కసారిగా ఆకాశానంటాయి. దీనికి తోడు నిత్యావసర సరుకులు బియ్యం, పప్పు, నూనె ధరలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. గతంలో సన్నబియ్యం విజయ మసూరి 4వేలకు క్వింటా ఉండగా ప్రస్తుతం 5వేల నుంచి 6 వేల వరకు అమాంతం పెరిగింది. రాబోయే రోజుల్లో ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిత్యావసరాలు ధరలు, నిత్యం వాడే ఉల్లి, టమాట ధరలు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ అధికారుల బదిలీలు

వరంగల్ ప్రభాతవార్త

వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా ఐపీఎస్ అధికారి షేక్ సలీమాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకూ వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా పనిచేసిన ఎంఏ బారిని బదిలీ చేసింది. జనగామ డిసిపిగా రాజమహేంద్ర నాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈయన వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డిఎస్పిగా పనిచేసి అదనపు ఎస్పీగా పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీగా పని చేస్తున్నారు.

# మొక్కు'బడి'గానే..

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నా.. పేదరికంలో మగ్గుతున్న తల్లిదండ్రులు ఆర్థిక భారమైనప్పటికీ ప్రైవేట్ పాఠశాలలనే ఆశ్రయిస్తుండడం గమనార్హం. డిజిటల్ క్లాస్‌ల కోసం లక్షలాది రూపాయలను వెచ్చించి ఆ స్థాయిలో సౌకర్యాలను కల్పించినా ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రులు చూడడం లేదు. ప్రైమరీ పాఠశాలలోని 5వ తరగతి నుంచి 6వ తరగతికి చేరుతున్న వారితో మాత్రమే హైస్కూల్‌కు అడ్మిషన్లు జరుగుతున్న పాఠశాలలు ఉన్నవి.

**బడిబాట కార్యక్రమాలేవి..?**

ఈనెల 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. 6 నుంచి 12వ తేదీ వరకు ఆదివారంతో సహా అన్ని రోజులు బడి పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి అడ్మిషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తమ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఈ ఉత్తర్వులను అమలుచేయడంలో చాలా మంది ప్రధానోపాధ్యాయులు చిత్తశుద్ధిని కనబరచలేదనే ఆరోపణలు ఉన్నవి. 12 నుంచి 19వ తేదీ వరకు బడుల్లో బడిబాట కార్యక్రమాలను ప్రతీ రోజు ఒక అంశంపై నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న సహిత విద్యా దినోత్సవం, బాలికా విద్యా రోజు, బాలిక విద్య, కేరిర్ గైడెన్స్ వంటి బాలిక విద్య ప్రాధాన్యతపై అవగాహన పెంచడం వంటి అనేక అంశాల అమలువరంగా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బడుల నిర్వహణ తీరుపై...**

ప్రభుత్వ బడుల నిర్వహణ తీరుపై కూడా అడ్మిషన్లు ఆధారపడి ఉన్నవి. వరంగల్ నగరంలోని పలు పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య ఆశించిన స్థాయికి మించి జరిగితే...ఈ పాఠశాలలకు దగ్గరగా ఉన్న పాఠశాలల ముఖం మాత్రం చాలా మంది విద్యార్థులు చూడడం లేదు. ఈ పరిస్థితి అండర్ రైల్వే గేట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న బడుల్లో నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రాంతాల్లోని పలువురు విద్యార్థులు ఆ బడులను దాటి దూరంగా ఉన్న బడుల్లో చేరుతున్నారంటే ఆ బడులు ఏ స్థితిలో ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయో..ఆ బడులపై తల్లిదండ్రులు ఏ నమ్మకాన్ని కలిగి ఉంటున్నారన్న అర్థం చేసుకోవచ్చు. టెన్త్‌లో ఉత్తీర్ణతా శాతం తక్కువగా ఉండడం..ప్రస్తుతం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో పూర్తిస్థాయిలో నమ్మకాన్ని కలిగించి వారిచే ప్రచారం జరిగేలా చర్యలు తీసుకోకపోవడం వంటి వాటితో చాలా బడులు ప్రైమరీ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులపైననే హైస్కూల్స్ ఉనికిని కాపాడుకుంటున్నాయి. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వ బడుల్లో పనిచేసే ఉపాధ్యాయుల పనితీరుపైననే విద్యార్థుల నూతన అడ్మిషన్లు ఆధారపడి ఉంటాయని చెప్పవచ్చు.

# బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- ప్రణాళికాబద్ధంగా బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఆపరేషన్స్ అండ్ పా) ఎస్‌వీకే.శ్రీనివాస్



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 :

సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి వార్షికలక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్ అండ్ పా) ఎస్‌వీకే.శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-2, పీకేఓసీ-4 గనులను సందర్శించి వ్యూపాయింట్‌ల ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా పాటుపడాలని అన్నారు. పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు మ్యాన్‌పవర్‌తో పాటు యాంత్రికశక్తిని వినియోగించుకోవాలన్నారు. 2024-25 సంవత్సరానికి నిర్దేశించిన 126.5లక్షల టన్నుల లక్ష్యాన్ని అధిగమించేందుకు సమిష్టికృషి చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున రహదారులపై బురదవేరి వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని, రహదారులకు ఇరువైపులా కాల్వలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్, ఏరియా అధికారులు నర్సి రెడ్డి, శ్యామ్‌సుందర్, రాంబాబు, వీరభద్రుడు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయంగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం సోమవారం రమణీయంగా సాగింది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అనేకమంది భక్తులు స్వామి వారి దర్శనార్థం స్వామి వారి సన్నిధికు దర్శనార్థం వచ్చేసారు. అదేవిధంగా 107 మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. ముందుగా అర్చకస్వాములు ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వ చనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చ రణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు. అదేవిధంగా చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన హోమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.





# భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం కర్ణాటక రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ డా.బి.బసవరాజు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్‌లు వేరివిగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన అధికారులు శాలువాతో సన్మానించారు. శ్రీస్వామి పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# కలెక్టర్ సేవలు ప్రశంసనీయం



- ప్రియాంక ఆల దంపతులను సన్మానించిన జెడ్పీ చైర్మన్ కంచర్ల

కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ ప్రియాంక ఆల అందించిన సేవలు ప్రశంసనీయమని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌ను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ దంపతులకు శాలువ కప్పి వీడ్కోలు పలికారు. ఆమె పనిచేసిన కాలంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణంలో ఇటు ప్రజలకు, అటు ఎన్నికల సిబ్బందికి కానీ ఎటువంటి చిన్న ఇబ్బందులు కూడా లేకుండా చాలా సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు. భవిష్యత్తులో ఇలాగే ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజలకు మరింత మంచి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆళ్ల మురళి, నాని, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

### -మృతుడు నిశాంత్‌కు 5నెలల క్రితమే వివాహం

మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌తో దుద్దుల నిశాంత్(30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన గ్రామంలో తీవ్ర విషాధాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే..నిశాంత్ తన ఇంటి ఆవరణలో ఉన్న బోర్ మోటర్ వైరు తెగిపోవడంతో గమనించకుండా వైర్‌ను తగలడంతో ఇద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నిశాంత్‌కు ఐదు నెలల క్రితమే వివాహం జరగగా, భార్య సృజన, తల్లితండ్రుల రోదనలు చూసిన గ్రామస్థులకు కంటతడి పెట్టించాయి. భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కళ్లు తెరవక ముందే కాటికి చేర్చారు

### -మానవత్వం మంటగలసిన వేళ

### -రైల్వే ట్రాక్ ప్రక్కన శిశువును పడేసిన వైనం

మహబూబాబాద్,జూన్17,ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు మనవత్వాన్ని మంటగలిపే విధంగా ఉన్నాయి. శిశువు కళ్లు తెరువక ముందే తనను కన్నవారు కాటికి చేర్చారు. కసాయి తల్లి చేసిన పని సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. ఆదివారం సాయంత్రం సమయంలో గుర్తుతెలియని వ్యక్తి కళ్లు తెరవని పసిగొడ్డును మహబూబాబాద్ రైల్వేట్రాక్ సమీపంలో పడవేసి వెళ్లారు. సమాచారం తెలిసిన వెంటనే జీఆర్‌పి ఎస్సై జె.సురేష్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతిచెందిన శిశువును స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచారు. దీనిపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త

మండలంలోని దంటకుంటతండాలో కుటుంబ కలహాలతో వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం భార్య లక్ష్మి తన భర్తతో గొడవ నేపథ్యంలో విషయాన్ని సొదరులకు తెలియజేసింది. దీంతో సొదరులకు తన భర్తకు జరిగిన గొడవలో తన సొదరుడు పాండు తలకు బలమైన గాయం కావడంతో అతన్ని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదారాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు తెలిపారు. అతని బార్య మంగా పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా షేక్ సలీమా ఐపీఎస్

వరంగల్ ప్రభాతవార్త

వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా ఐపీఎస్ అధికారి షేక్ సలీమాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకూ వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా పనిచేసిన ఎంఏ బారిని బదిలి చేసింది. జనగామ డిసిపిగా రాజమహేంద్ర నాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈయన వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డిఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీగా పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీగా పని చేస్తున్నారు.

## చెల్పూర్ కేటిపిపి ముందు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### -కేటీపిపిలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుడికి తీవ్రగాయాలు

గణపురం, జూన్ 17, ప్రభాతవార్త

గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు సోమవారం ఉదయం ఢీకొన్నాయి. ఈఘటనలో కేటీపిపిలో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్న కొండెంగ శ్రీనుకు తీవ్ర గాయాలు అయి పరిస్థితి విషమించడంతో స్థానికులు అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కుటుంబ కలహాలతో వివాహిత మృతి

### -ప్రియుడు ఆత్మహత్యాయత్నం

బయ్యారం,జూన్17,ప్రభాతవార్త



కుటుంబ కలహాలతో వివాహిత మృతిచెందిన సంఘటన మండలంలోని కోటగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కొట్టెం రవళి(23) భర్తతో విబేదాలు రావడంతో బ్రతుకుదెరువు కోసం భూవనగిరికి వెళ్లి అక్కడ కోళ్లఫాంలో పనిచేస్తుంది. అదే గ్రామానికి చెందిన మెండు రఘువేందర్ అదే కోళ్లఫాంలో పనిచేస్తుండడంతో వారి మద్య ప్రేమ చిగురించింది. విషయాన్ని గమనించిన ఆమె భర్త పంచాతీయ పెట్టే క్రమంలో వారిద్దరూ సొంతగ్రామానికి చేరుకున్నారు. కుటుంబ కలహాలు తట్టుకోలేక రవళి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న ప్రేమికుడు రఘువేందర్ కత్తితో గాయపర్చుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని స్థానిక మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసువత్రికి తరలించారు. దీనిపై ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా మృతి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ప్రతీ సోమవారం విద్యుత్ ప్రజావాణి

నడికూడ,ప్రభాతవార్త:




నడికూడ మండల కేంద్రంలో సబ్‌స్టేషన్‌లో ఏఈ విశ్వప్రసాద్ విద్యుత్ ప్రజావాణి నిర్వహించి వినియోగదారుల నుండి పిర్యాదులు తీసుకోవడం జరిగింది.నడికూడ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ప్రతీ సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.విద్యుత్ వినియోగదారుల పిర్యాదులను ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరించబడునని వినియోగదారులు పిర్యాదు చేసిన తర్వాత వారికి రశీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ పిర్యాదులను పరిశీలించి సమస్యను బట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.వినియోగదారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నడికూడ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో పిర్యాదులు తీసుకుంటారని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నేరాలు-దారుణాలు

## వెంకటాపూర్ మండల ప్రజల సాకారం మరువలేనిది

బదిలీపై వెళ్తున్న ఎస్సై చల్లా రాజు




వెంకటాపూర్, జూన్ 17, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల ప్రజల సాకారం మరువలేనదని వెంకటాపూర్ ఎస్ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై బదిలీపై వెళ్తున్న చల్లా రాజు అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వెంకటాపూర్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మీడియా మిత్రులకు, పోలీస్ స్టేషన్ సిబ్బందికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో గత సంవత్సరం అక్టోబర్ మాసంలో బాధ్యతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు అన్ని సమయాల్లో నాకు చేదోడు వాదోడుగా ఉండి ఎక్కడ కూడా శక్తి వంచన లేకుండా మీ యొక్క పూర్తి సహకారాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మీ యొక్క ఆదరాభిమానాలు మరియు ఆప్యాయతల వల్ల నేను వెంకటాపూర్ మండలంలో సుమారు 9 నెలల పాటు సమర్థవంతంగా పనిచేసి ప్రజలందరికీ సమర్థవంతమైన పరిపాలన అందించి మీ మనసులో నాకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోగలిగానని ఆయన పేర్కొన్నారు. కాగా మీడియా మిత్రులు, ప్రజలు పోలీస్ స్టేషన్‌కి చేరుకొని ఎస్.ఐ రాజును ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.

## ముస్లింలు కూడా మన సోదరులే ముస్లిం మైనార్టీలను ఆదరించాలి

### బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు

### శుభాకాంక్షలు తెలిపిన డా. పోరిక రవీందర్

ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :



ముస్లిం మైనార్టీలు కూడా మన సోదరులేనని జిల్లా టిబి, ఎయిడ్స్ నియంత్రణాధికారి, బ్లడ్ డొనేషన్ కో ఆర్డినేటర్ డా. పోరిక రవీందర్ నాయక్ అన్నారు. ము స్లింల పవిత్ర పండుగల్లో ఒక టైన బక్రీద్ పర్వదినాన ఆయన ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. రవీందర్ నాయక్ మాట్లాడుతూ మనది లౌకిక దేశమని ముస్లింలను మనం ఎంతగానో గౌరవించాలని, వారి పట్ల ప్రేమగా వ్యవహా రించాలని ఆయన అన్నారు. మన దేశంలో ఉంటున్న మైనార్టీలు ముస్లింలు, క్రైస్తవులకు పూర్తి భద్రత కలిగేలా మనమంతా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ముస్లింలతో పాటు అన్ని మతాల వారికి తాను పూర్తి సహకారం అందించి తన శక్తి సామార్థ్యాలకు అనుగుణంగా చేయూతనిస్తానని డా. రవీందర్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

### వినియోగదారులు సహకరించాలి

మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ ఏఈఈలు కె.వెంకటరెడ్డి,ఎస్.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం 7గంటల నుండి 10 గంటల వరకు మిర్యాలగూడ సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11కెవి హౌసింగ్‌బోర్డు ఫీడర్‌లో ట్రీకటింగ్ మరమ్మతులు ఉన్నందున ఈ ఫీడర్ పరిధిలో ఉన్న వినోభానగర్, ముత్తిరెడ్డి,సుందర్‌నగర్, రెడ్డికాలనీ,విద్యానగర్, పెద్దబజార్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు 11 కెవి సీతారాంపురం, శాంతినగర్, సంతోష్‌నగర్,కృష్ణకాలనీ వారికి కూడా విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, ప్రజలు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

**-విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ కో-చైర్మన్ అందె రాంబాబు**

*మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల భవనంలో సోమవారం జరిగిన సమావేశంలో విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ కో-చైర్మన్ అందె రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.4వేల నుండి రూ.6వేలు వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, బీడి కార్మికులకు రూ.2వేల నుండి రూ.4వేల పెన్షన్ పెంచుతామని చెప్పి 6నెలలు గడుస్తున్న ఇప్పటికీ తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే పెన్షన్లు పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణలో మహిళలకు ఏవిధంగా ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారో, అదేవిధంగా దివ్యాంగులకు కూడా ఉచితంగా ప్రయాణించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్(పిహెచ్‌డి) వయసు మరియు నెట్(ఎన్ఇటి)నుంచి దివ్యాంగులందరికీ మినహాయింపు ఇవ్వాలని, శారీరక వికలాంగుల రోస్టర్ 56ని 10లోపు మార్చాలని, ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యల పరిష్కారం కోసం మంద క్రిష్ణ మాదిగ ఛలో హైదరాబాద్ కార్యక్రమం కోసం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దానికోసం గ్రామగ్రామాన విహెచ్‌పిఎస్ గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పునర్నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు చిట్టి రాజు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ అంత అడుగుల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు దోర్నాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు భద్రయ్య, పోనపాకుల కుమార్, మంద తిరుపతి, మంద కిరణ్, విహెచ్‌పిఎస్ నాయకులు శరత్‌బాబు, దేవేందర్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన దండు రమేష్

*మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల విదేశీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు, భారీ పరిశ్రమల స్థాపన కోసం కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షునిగా రాజ్‌కుమార్

*మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రాజ్ కుమార్‌ను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ మల్హర్‌రావు మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ..తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, మండలంలో స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా తనను నియమించిన ఫౌండేషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి డిఎస్పీ దంపతుల పూజలు

*గణపురం, జూన్ 17, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లలో నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం భూపాలపల్లి డిఎస్పీ అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి పూజ, నందీశ్వర స్వామి వారి పూజ అనంతరం గణపేశ్వరునికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు మటం గంగాధర్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**-ఎంపిపి సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్**

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*



కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు ప్రతిరూపం బక్రీద్ అని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు గద్దం కొమురయ్య యాదవ్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, ఆత్మకూరి కుమార్, దుర్గారావు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మేదరి సంఘంకు దక్కిన అపూర్వమైన గౌరవం

**-త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డికి కృతజ్ఞతలు**

**-మేదరి(మహేంద్ర) సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



త్రిపుర రాష్ట్ర పర్యటనకు బయలుదేరి అగర్తల సింగర్ భీల్ విమానాశ్రయంకు చేరుకున్న మేదరి సంఘం బృందానికి రాజ్‌భవన్ నుండి సిబ్బంది వచ్చి స్వాగతం పలికి గెస్ట్‌హౌస్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. గెస్ట్‌హౌస్ నుండి రాజ్‌భవన్‌కు చేరుకున్న బృందం గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా గవర్నర్ సంఘ ప్రతినిధులను అందరితో మాట్లాడి సమస్యలను సావధానంగా విన్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్‌తో పాటుగా ప్యారసాని బాలరాజు, వేపూరి కృష్ణ, కె.మురళీ కృష్ణలు మేదరి కులస్థులకు ఉన్న ఇబ్బందులను వివరించినట్లు పేర్కొన్నారు. సమస్యలను ప్రశాంతంగా విన్న గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి మూడు రోజులు రాష్ట్రంలో పర్యటించిన తరువాత మళ్లీ ఒకసారి పూర్తిగా వివరాలు మాట్లాడుదామని తెలిపారని అన్నారు. అనంతరం గవర్నర్‌తో కలిసి తెలంగాణ మేదరి(మహేంద్ర) సంఘం ప్రతినిధులు రాజ్‌భవన్‌లో విందు చేయడం మేదరి జాతికి దక్కిన గొప్ప గౌరవమని వారు తెలియజేశారు. రాజ్‌భవన్‌లో అడుగుపెట్టడం దగ్గర నుండి విందు పూర్తయిన తరువాత అందరితో ఫోటోలు దిగే వరకు గవర్నర్ ప్రతి సందర్భంలో అందరినీ పలకరిస్తూ నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడినట్లు తెలిపారు. సంఘం ప్రతినిధులు అందరూ కలిసి, విడివిడిగా గవర్నర్‌తో ఫోటోలో దిగినట్లు తెలిపారు. 17, 18తేదీలలో బృందం పర్యటనకు సహకరించడం కోసం తెలుగు భాష వచ్చిన ప్రసాద్ అనే ప్రత్యేక అధికారిని కేటాయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంకు ఏర్పాటుకు కృషి చేసిన జోర్రిగల శ్రీకాంత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు బృందం సభ్యులు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో విద్యుత్ సరఫరాలో మంగళవారం అంతరాయం ఏర్పడనుందని భద్రాచలం విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పట్టణంలో ఉన్న రెండు సబ్‌స్టేషన్‌లలో అత్యవసర మరమ్మత్తులు నిర్వహించే దృష్ట్యా సుమారు రెండు సమయం పట్టే అవకాశం ఉన్నందున ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## రుద్రారం రజక సంఘం అధ్యక్షుడిగా నాగరాజు

*మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన పెద్దల ఆధ్వర్యంలో రజక సంఘం గ్రామ అధ్యక్షునిగా నస్పూరి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షునిగా నస్పూరి తిరుపతి, కోశాధికారిగా శ్రీరాముల ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా శ్రీరాముల శంకర్, కార్యదర్శిగా కంచర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా నస్పూరి సారయ్య, ముఖ్య సలహాదారులుగా జంగపెల్లి దేవేందర్, ఐటిపాముల రాము, తిరుపతి, మామిండ్ల నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కమిటీ ఎన్నికకు సహకరించిన వారందరికీ నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబానికి పరామర్శ

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*

కాటారం మండల మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. కాగా సోమవారం వారి దశదిన కర్మలో బిజెపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి పాల్గొని మల్లయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. వారివెంట తదితరులు ఉన్నారు.



# ఈద్గాలో మంత్రుల ప్రత్యేక ప్రార్ధనలు

**-ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపి**

**కొండ సురేఖ, కడియం కావ్య**



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించేకొని రాష్ట్ర దేవాదాయ, పర్యాటక శాఖ మంత్రి కొండ సురేఖతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం ఉదయం హన్మకొండ బొక్కల గడ్డలోని ఈద్గాలో, ఖిలా వరంగల్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ భక్తికి, త్యాగినికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తున్న బక్రీద్ పండుగ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వేరవకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదన్నారు. అల్లా దీవెనలతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని కోరారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ చాటిచెప్పుతున్నదని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఈద్గాల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు వరంగల్ 2 డిపోలో డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం

ప్రభాతవార్త-బాలసముద్రం:



టీజీఎస్ఆర్టిసి వరంగల్ 2 డిపోలో నేడు మంగళవారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ జి సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున హనుమకొండ నుండి ములుగు, పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట రూట్లో తిరుగు బస్సులకు సంబంధించిన ఆత్మకూర్, ములుగు, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట ప్రయాణికులు ప్రజలు వారి యొక్క సలహాలను, సూచనలను, విజ్ఞప్తులను 9959226048 సెల్ నెంబర్‌కు తెలియపరచవలసిందిగా డిపో మేనేజర్ జి సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పర్వతాల శివాలయంలో ప్రత్యేక పూజలు

పర్వతగిరి, జూన్ 17, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ప్రతి నెలలో ఒక సోమవారం రోజున ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చుకులు హర్షవర్ధన్ తెలిపారు. ఈవారం అన్నదానం కార్యక్రమం దాతలుగా అంకం శ్యామ్, ఆదండ భిక్షపతి, దొడ్డ రమేష్ ఉన్నారు. పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలలో నుండి భక్తులు విచ్చేసి దర్శనం చేసుకుని అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటికి 100 గుడికి చందా రసీదు పుస్తకాలను వితరణ చేశారు. పర్వతాల శివాలయానికి భక్తునికి అనుసంధానం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్ తెలిపారు. పర్వతాల శివాలయం చుట్టూ ఉన్న గుడిల ప్రాముఖ్యత గూర్చి స్థల పురాణాన్ని పర్వతగిరి ఎంపీటీసీ కమిటీ సభ్యులు మాడుగుల రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చింతల శ్రీనివాస్, దయాకర్, అనుమాండ్ల దేవేందర్, రంగు జనార్ధన్ గౌడ్, ఎర్రబెల్లి హరికుమార్, ఆకుల దేవేందర్, కుమారస్వామి, రంజిత్ కుమార్, సోమేశ్వరరావు, బద్రు నాయక్, సురేష్, మాలోతు శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**-నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కార్యాలయంలో సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సంస్థ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో 33/11కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదలను స్వీకిరంచు కేంద్రం విషయంపై అవగాహన కార్యక్రమానికి హాజరైయ్యారు. వినియోగదారులు మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులందరికీ ఇంతటి బృహత్కరమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు సీఎండీని వినియోగదారులు అభినందించారు. విద్యుత్ వినియోగదారులందరూ ఈ విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోగలరని అన్నారు. ఈ కేంద్రాలను 16 సర్కిళ్ల పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో ఫిర్యాదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విద్యుత్ ప్రజావాణి ఫిర్యాదుపై 18004250028కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సీఎండీ పేర్కొన్నారు. హన్మకొండ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వెంకటరమణ, డిఈ (టెక్నికల్) కె.అనిల్ కుమార్, ఏడీ ఈ.పైదయ్య, ఏఈ లక్ష్మణ్ నాయక్, లైన్ మెన్, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కలెక్టర్లు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



వరంగల్, హన్మకొండ జిల్లాలకు నూతన కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లు సత్య శారదాదేవి, ప్రవీణ్య సోమవారం హన్మకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్రం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేశారు.

## విద్యుత్ ప్రజావాహిని సద్వినియోగం చేసుకోవాలి: సీఎండి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:




విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రజావాహిని సద్వినియోగం చేసుకోవాలసి సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం భీమదేవరపల్లి సబ్ డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ప్రజావాహిని సీఎండి ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామ గ్రామాల విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు డివిజన్ ఆఫీస్ ఈఆర్ఓ సబ్ రివిజన్ ఆఫీస్ సెక్షన్ ఆఫీసుల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు సర్కిల్ ఆఫీస్‌లో అదే రోజు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు చెల్లింపులను ఆన్లైన్ చెల్లింపులు ప్రోత్సహించాలని ఏవోను కోరారు. హనుమకొండ సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ కె.వెంకటరమణ, డిఈ అనిల్ కుమార్, ఏడీఈ రాజకుమార్, ఏఈ లక్ష్మణ్ నాయక్, ఏఏఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ... ముగ్గురికి తీవ్ర గాయాలు

పరకాల, జూన్ 17, ప్రభాతవార్త

రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్రంగా గాయపడిన ఘటన పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. సోమవారం రాత్రి మండలంలోని కామారెడ్డిపల్లి సమీపంలోని జాతీయ రహదారి రోడ్డుపై ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు డీకొనగా నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన శివాజి అఖిల్, లాబెల్ల హరీష్, శాయంపేట మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన హజారుద్దీన్ తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఇద్దరికి చికిత్స నిమిత్తం పరకాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డిఎస్)**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

ప్రభాతవార్త-బాలసముద్రం:

అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలనిఅఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. సోమవారం వరంగల్ పట్టణంలోని ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జిలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డిఎస్) గ్రేటర్ వరంగల్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా అనేక పాఠశాలలు నడుస్తున్నాయని, పాఠశాలలోనే పాఠశాల యజమాన్యాలు పాఠశాల పక్కనే సెటర్ కిరాయికి తీసుకొని పాఠ్యపుస్తకలు అమ్ముతూ లాభం ద్యేయంగానే పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంతో ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని లోబడి ఫీజులు నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాగే షటర్ కిరాయికి తీసుకొని పాఠ్యపుస్తకాలు అమ్ముతూ గత వారం రోజులుగా నర్సరీ, యూకేజీ పిల్లలకు వేల రూపాయలు బుక్కులకు తీసుకుంటూన్నారు అని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు విద్యాసంస్థలు సమస్యలతో స్వాగతం పలికాయని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు కనీస సౌకర్యాలు లేని విధంగా తయారయ్యాయని పోటీపడి అడ్మిషన్లు చేసుకుంటున్నారని విద్యా బోధనలో ఎటువంటి నాణ్యత లేదని ఆయన అన్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు అనుమతి లేకుండా నడుస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకొని పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకొవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సాయి, గ్రేటర్ వరంగల్ నాయకులు పొలబోయిన రాజు, జవాజి, శ్రీజిత్, సంకినేని సాయి, సిరబోయిన దినేష్, కొమ్ముల సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఎస్సై చల్లని (ధర్మ) రాజు

**నిజాయితీ, నిబద్ధతతో పని చేసిన ఎస్.ఐ**
**వెంకటాపూర్ మండల ప్రజలు, అధికారులు వివిధ రాజకీయ నాయకులు, మీడియా మన్ననలు**

*ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :* నిజాయితీ, నిబద్ధతకు మారుపేరుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందిన కొంత మంది పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌లలో వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు ఒకరు. అతి తక్కువ కాలం కేవలం 9 నెలలు ఎంతో సమర్థవంతంగా, నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసిన ఆయన ఆదివారం బదిలీ అయ్యారు. ఆయన పనిచేసిన తొమ్మిది నెలల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పి పోలీసులంటే ప్రజల పట్ల గౌరవం పెరిగేలా పనిచేశారు. భూపాలపల్లి జిల్లాలో సుమారు 10 సంవత్సరాలు పనిచేసి అటు అధికారులు, ప్రజల మన్ననలు పొందిన ఎస్సై చల్లా రాజు అక్టోబర్ 2023 లో భూపాలపల్లి జయశంకర్ జిల్లా నుండి ములుగు జిల్లా వెంకటాపూర్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. వెంకటాపూర్ ఎస్సైగా విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన పనిచేసిన తొమ్మిది నెలల కాలంలో క్రైం రేటు తగ్గించడమే కాకుండా, వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారికి మొదట కౌన్సిలింగ్ చేసి వారిలో అవగాహన, చైతన్యం కలిగించే వారు. ఎంతో కోపతాపాలతో వచ్చిన వారైనా ఆయన చేసే కౌన్సిలింగ్‌కు ముగ్ధులై పోయేవారు. మండల ప్రజలు ఆయన నిబద్ధతకు, నిజాయితీకి ఆయనను చల్ల (ధర్మ) రాజు, చల్లని రాజు అని పిలుచుకునే వారంటే ఆయనకు ప్రజల్లో ఎంత మంచి పేరుందో అర్థం చేసుకోవచ్చు. ఆయన పనిచేసిన పీరియడ్‌లో అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. తన మండలంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. మండలంలో గుడుంబా, గుట్కా లతో పాటు మాదక ద్రవ్యాల ను అరికట్టడంలో తన వంతు పాత్ర పోషించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ శాఖా మంత్రి సీతక్క, అప్పటి కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ డా. శబరీష్‌ల ఆదేశం మేరకు ప్రధానంగా వెంకటాపూర్ మండలంలో ఉన్న 7 గుంపుల గుత్తికోయల పై దృష్టి పెట్టి వారికి విద్య, వైద్యం అందేలా కృషి చేశారు. మండలంలో ఏ గ్రామం నుండైనా ఫిర్యాదు





అందితే ఫీల్డ్ మీదికెళ్లి క్షేత్ర స్థాయిలో విచారణ చేవట్టడం ఆయన నైజం. ములుగు ప్రాంతం ఒకప్పుడు వివిధ నక్సల్స్ గ్రూపులక నెలవు కావడం ఆ తరువాత మావోయిస్టులు తప్పా దాదాపు అన్ని గ్రూపులు కనుమరుగు కావడం జరిగింది. ప్రక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నక్సల్స్ ప్రాబల్యం అధికంగా ఉన్న కారణంగా ములుగు జిల్లాలో కూడా వారి కదలికలు ఉండేవి. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై రాజు వెంకటాపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో నిత్యం గాలింపు చర్యలు చేపడుతూ అసాంఘిక శక్తుల చర్యలకు అడ్డుకట్ట వేశారు. ఇసుక మాఫీయా, మట్టి దందాల పై కూడా దృష్టి పెట్టి వాటిని నియంత్రించడంలో సక్సెస్ అయ్యాడు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మారేడు గొండ చెరువు తెగి పోగా ఏర్పడ్డ ఇసుక మేటలను కొంత మంది స్మగ్లర్లు రాత్రి పూట లారీల్లో అక్రమంగా తరలిస్తుండగా లారీలను పట్టుకొని కేసులు నమోదు చేసి, ఇసుక అక్రమ రవాణను అరికట్టారు. దీనితో పాటు ఇటీవల ములుగు జిల్లా ఎస్పీ డా. శబారీష్ గోదావరి ఇసుక రవాణలో లారీల్లో ఓవర్ లోడ్‌తో పోయే లారీలను రాత్రి పూట పట్టుకొని కేసులు నమోదు చేయడంతో పాటు లారీల యజమానులకు అక్రమంగా ఇసుక రవాణ చేయవద్దని సూచించారు. అలాగే గుడుంబా తయారీ చేసే తండాలపై దాడులు చేసి గుడుంబాను అరికట్టడంతో పాటు వారిలో గుడుంబా త్రాగితే, గుట్కాలు తింటే వచ్చే దుష్పలితాలను ప్రజలకు వివరించి వారిలో అవగాహన కల్పించారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో స్వంత చెల్లిపై గొడ్డలితో దాడి చేసి అతి కిరాతకంగా నరుకగా సమాచారం అందుకున్న ఎస్సై కేవలం పది నిమిషాల్లోనే సంఘటన స్థలికి చేరుకొని రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న సదరు వికలాంగురాలైన మహిళను వరంగల్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించి ప్రాణం పోశారు. ఆ కుటుంబంలో ఇద్దరు మహిళలు కూడా వికలాంగులు కావడం, ఒక వృద్ధురాలు ఉండటంతో అప్పుడప్పుడు వారి ఇంటికి వెళ్లి వారిలో మనో ధైర్యం నింపారు. అలాగే మండలంలోని ఓ గ్రామానికి చెందిన భార్య భర్తలు హైదరాబాద్‌లో ఇద్దరు ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ఏర్పడ్డ కుటుంబ కలహాల కారణంగా సుమారు 5 నెలల పాటు విడివిడిగా ఉండగా, ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఎస్సైని ఆశ్రయించగా వారిద్దరికి కౌన్సిలింగ్ నిర్వహించి ఇద్దరిని తిరిగి సుఖంగా జీవనం సాగించేలా చర్యలు తీసుకున్నారు. ఇటీవల వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఓ హత్య కేసులో మృతుడి రక్త సంబంధీకులే చంపిన కేసులో వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకున్నారు. మండల ప్రజలు, పోలీసు సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మీడియా ప్రతినిధులు ఆయన సేవలను కొనియాడు తుండటం కొసమెరుపు.

# మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన ఎంసీసీలు

**సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**
**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎవరు పట్టించుకోలేదు**
**ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వేడుకోలు**
**ఎంసీసీల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవెందర్**

**ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంసీసీల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవెందర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. చాలీ చాలని వేతనాలతో (రూ. 5200 లు ) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పథకం ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎంసీసీలుగా రాష్ట్ర వ్యాప్తంగా 2010 వ సంవత్సరంలో 540 మందిని ప్రభుత్వం నియమించింది. గత పన్నెండ్ల నుండి ఫుల్ టైం వర్కర్‌లుగా పని చేస్తున్నప్పటికీ వేతం మాత్రం అతి తక్కువగా చెల్లిస్తున్నారని అన్నారు. 2010 లో నియామకమైన ఎంసీసీల జీతాలు ఇంత కాలం నేరుగా వారి అకౌంట్లలోనే వేసేవారు. వేతనాలు పెంచాలని గత ప్రభుత్వ హయాంలో



ఎన్నో సార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మంత్రులను కలిసి విన్నవించుకున్నామని అయినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇక మీదట జీతాలు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో వేయాలని డిసెంబర్ 28న 2022 వ సంవత్సరంలో జీవో విడుదల చేశారు. కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగం పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మంత్రి సీతక్కకు ఇచ్చిన వినతి పత్రం లో కారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల ఎంసీసీలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయిటిపాములలో ఘనంగా శివపార్వతుల కల్యాణం

**కట్టంగూర్, జూన్ 17,ప్రభాతవార్త** మండలంలోని అయిటిపాములలో గత రెండేళ్ల క్రితం నిర్మించిన శ్రీసీతారామంజనేయ శివ చెన్నకేశవ ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని సోమవారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుంచే పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. హోమం, అభిషేకాలు, శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ చౌగోని నాగరాజుగౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులుగౌడ్, లక్ష్మారెడ్డి, కొండ సత్తయ్య, రవి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఘనంగా బక్రీద్ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 17 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఈద్గాల వద్దకు ముస్లీం సోదరులు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రార్థనల అనంతరం వివిధ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లీం సోదరులకు బక్రీద్ సుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, పాలా య్యి శ్రవంతిరెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నర్సింహా, ముస్లీం సోదరులు మహ్మద్ బాబా షరీఫ్, మహ్మద్ మీర్ అంజద్ అలీ, చోటేబాబా, ఖయ్యూం, రహీం తదితరులున్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, జూన్ 17 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన తమతో చదువుకున్న తన స్నేహితుడు కావలి ప్రవీణ్ అనారోగ్యంతో బాదపడుతున్న విషయం తెలుసుకున్న తోటి చిన్ననాటి స్నేహితులు తమవంతుగా సమకూర్చిన రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. తమతో చదువుకున్న వారిలో ఏ ఒక్కరు ఆపదలో ఉన్నా వారిని ఆదుకునేందుఎకు ముందుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుశంగల మురళి, టి.రాజు, ఎండి.జహాంగీర్, మనోజ్, రాజేష్, ఉదయ్, వణేష్, రమేష్, వెంకటేశం, శివశంకర్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

**...మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి**

**నూతనకల్,17జూన్,ప్రభాతవార్త:** యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకుని జీవితంలో అభివృద్ధి పథంలో పయనించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ప్రొప్రైటర్ నవీన్ ఏర్పాటు చేసిన భవాని బ్యాటరీ హ్యాండ్ ఎలక్ట్రికల్ వర్క్స్ షాప్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, నాయకులు జటంగి గణేష్‌యాదవ్, బంటు బద్రి, సాయి,మహేష్,మురళి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలను అమలు చేయాలి

**చిట్యాల, జూన్ 17, (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య భవనంలో సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు లేవనే సాంకేతిక కారణాలు చూపి అమలు చేయడం లేదని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చేసిన తప్పులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయకుండా రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి అమలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీని ఒకేసారి అమలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసాను అమలు చేయాలని, వడ్లకు దొడ్డు, సన్నాలు అని తేడా లేకుండా ప్రతి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని, ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు పడే ఇబ్బందులు అధిగమించడానికి బస్సుల సంఖ్యను పెంచి అన్ని బస్సు స్టాపుల్లో బస్సులు ఆపాలని, ప్రజల ఆగ్రహానికి గురి కాకకుండే మౌలికపరమైన సమస్యలను పరిష్కరించి ఇచ్చిన



హామీలను అమలు చేయాలని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, స్థానిక నాయకులు శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

**నార్కట్‌పల్లి, జూన్ 17 (ప్రభాతవార్త**



మహమ్మదీయులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో రెండో అతి పెద్ద పండుగ ఈద్-ఉల్-అదా బక్రీద్ పండుగ. ఇస్లామిక్ కాలమానినిలో 12వ నెల 10వ రోజున ఈ పండుగను జరుపుకుంటారు. మహమ్మద్ ప్రవక్త దైవ ప్రీతి కోసం చేసిన త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. బక్రీద్ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కుల మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ మతసామరస్యంతో మెలుగూ శాంతి సౌభ్రాతృత్వాలతో కలిసి మెలిసి ఉండాలని మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య అన్నారు. సోమవారం ఆయన వివిధ పార్టీల నాయకులతో కలిసి ఉద్గాకు వెళ్ళి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చింతపల్లి బయ్యన్న, ఐతరాజు యాదయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల వెంకన్న, జాల సైదులు, ఎస్.కె.సమ్మద్, షబ్బీర్ అలీ, దాదర్‌సాబ్, తొలుసూరి నర్సింహ్మ, మన్సూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవస్థానం దుకాణాలకు బహిరంగ వేలం

**చిట్యాల రూరల్, జూన్ 17, (ప్రభాతవార్త) :**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము వద్ద 2024 25 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్మకం, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కుకై ఈనెల 20వ తేదిన గురువారం రోజున ఉదయం గం.11.30 ని.లకు దేవస్థాన కార్యాలయం నందు టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు



ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు 21.06.2024 నుండి 20.06.2025 (1 సంవత్సరం) కాలపరిమితికి గాను రూ. 2లక్షలు విలువ గల డిడి లేదా నగదును మేనేజర్, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వెలిమినేడు, చిట్యాల మండలం, నల్లగొండ జిల్లా పేరిట ఏపిజివి బ్యాంక్ వెలిమినేడు బ్రాంచిలో డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.

# నేడు దేవాలయ మొదటి వార్షికోత్సవం

**పెన్‌పహాడ్,17జూన్,(ప్రభాతవార్త):**




మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో గత సంవత్సరం నిర్మించి ప్రారంభించిన శ్రీ సీతారామచంద్ర స్వామి,శివాలయం ,దుర్గాభవాని దేవాలయం మొదటి వార్షికోత్సవం నేడు వేదపండితులు ఇరువంటి హరిప్రసాద్ శర్మ చేతులమీదుగా నిర్వహిస్తుండగా, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణకర్త బిట్టు నాగేశ్వర్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని తోరణ అలంకరణ అగ్నిహోమం,జలాభిషేకం,దేవతామూర్తులకు నూతన వస్త్రాలంకరణ,బాజా భజంత్రీలు, కోలాటాలమద్య జరుగుతుందని తెలిపారు.నూతన దేవాలయ నిర్మాణం జరిగిన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవం అంగరంగవైభవంగా భక్తుల కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామన్నారు.ధూపహాడ్ గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొంది,తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ మొక్కల మెయింటెనెన్స్ నిధులు విడుదల చేయాలి

..కాసాల

**చండూరు,17జూన్,(ప్రభాతవార్త):**



ఫామ్ ఆయిల్ మొక్కలు నాటుకున్న రైతులకు అందివ్వాల్సిన మెయింటెనెన్స్ నిధులను సకాలంలో విడుదల చేయాలని బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు.సోమవారం ఆయన చండూరు మండల కేంద్రంలో పలువురు రైతులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ మొక్కలు నాటుకున్న రైతులకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి 4200 చొప్పున ప్రతి సంవత్సరం మార్చిలోగా ప్రభుత్వం అందించే మెయింటెనెన్స్ నిధులు సకాలంలో రైతులకు ఇవ్వడం లేదని తెలిపారు.ఈ విషయమై ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు మాదగోని నాగార్జున,దేప ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, జూన్ 17,(ప్రభాతవార్త**



నియోజకవర్గకేంద్రమైన నకిరేకల్‌తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లింలు పాల్గొని ప్రత్యేక నమాజ్‌లను చేశారు. అదే విధంగా నకిరేకల్ పట్టణంలోని ఈద్గాలలో ప్రార్థనలలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్ని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలులేని త్యాగనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియాలో దైద రవీందర్ జన్మదిన వేడుకలు

**నకిరేకల్, జూన్ 17,(ప్రభాతవార్త**



టిపిసిసి నాయకులు దైద రవీందర్ జన్మదిన వేడుకలను సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. రామన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు నరేందర్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గట్టు మత్స్యగిరి మంద సాయికుమార్, రాజు, బన్నీ, నవీన్, వెంకటేష్,పవన్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# పేదలపాలిట ఆపన్నహస్తం దైద రవీందర్

**నకిరేకల్, జూన్ 17,(ప్రభాతవార్త**



నిరుపేద కుటుంబాలపాలిట ఆపన్నహస్తం టిపిసిసి నేత దైద రవీందర్ అని పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం టిపిసిసి నేత దైద రవీందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీచేయడంతోపాటు వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్,సతీష్, సురేష్, నక్షత్ర, అశ్విన్, నాగరాజు, సైదులు, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

త్యాగం, సహనానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ (ఈద్-అల్-అదా) పండుగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లాలోని ఉన్నతాధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు సోమవారం శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధనలను పాటించాలని, సాటివారిపై దయ, కరుణ చూపాలని, ఈ పండుగ విశ్వాసం, భక్తితో జీవించాలనే గప్పా సందేశాన్నిస్తుందని, తమకు ఉన్నదాంట్లోనే ఇతరులకు పంచిపెట్టే దాతృత్వపు స్ఫూర్తిని మానవాళికి చాటి చెపుతుందని తెలియచేశారు. సోమవారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియచేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఈద్గాలో జరిగిన ప్రార్థనలకు కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, తదితర ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా రఘునాథపల్లి మండలకేంద్రంతోపాటు మండలంలోని ఖిలాషాపురం, ఫతేషాపురం, కంచనపల్లి ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. ఈద్ ఆల్ ఆదా ను పురస్కరించుకుని చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. దీంతో ఈద్గాల వద్ద సందడి వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. అలాగే పాలకుర్తి మండలకేంద్రంతోని ముస్లిం సోదరులు ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు కూడా ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.





# స్నేహానికి త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్

-డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి





జనగామ టౌన్, జూన్ 17 ప్రభాతవార్త :

స్నేహానికి, త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్ అని జనగామ పట్టణంలోని ఈద్గావద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా జనగామ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పట్టణంలోని ఈద్గావద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాతోపాటు పలువురు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలసి సుఖశాంతులతో జీవించాలని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్‌షరీఫ్, జమాల్‌షరీఫ్, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, సిద్దిరాములు, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, అజారుద్దీన్, మాసపేట రవీందర్‌రెడ్డి, హన్మంతారెడ్డి, జాయమల్లేశ్, రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మూలుగుతున్న నిధులు... ప్రారంభానికి నోచుకోని పనులు

చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త

నిధులు మంజూరి అయి నెలలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాని దుస్థితి మండలంలోని జల్లి గ్రామంలో నెలకొంది. కాగా గ్రామంలోని పంచాయతీరాజ్ ప్రధాన రోడ్డు నుండి బతుకమ్మ ఆట స్థలం వరకు ఉన్నటువంటి మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారిపోయిందని స్థానికులు తెలిపారు. ఇట్టి రోడ్డు వెంట స్మశానవాటిక ముస్లింల కబ్రస్తాన్, బతుకమ్మ ఆటస్థలంతో పాటు రైతులు నిత్యం ఇదే మార్గంలో పంట పొలాల వద్దకు వెళ్లి వస్తుంటారు. చినుకుపడిందంటే చిత్తడవుతూ రోడ్డువెంట నడువాలంటే స్థానికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోసాగారు.

**రోడ్డు నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరి: మాజీ ఎంపిపి అశోక్**

కాగా ఈ రోడ్డు గురించి గతంలో అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి జక్క అశోక్ పేర్కొన్నారు. ఇందుకు గత అక్టోబర్‌లోనే రూపాయలు 50లక్షలు మంజూరి కావడం జరిగిందన్నారు. గౌతమ్ కన్స్ట్రక్షన్‌తో అగ్రిమెంట్ కూడా పూర్తయిందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆగిపోయాయన్నారు. కాగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ పూర్తయినందున ప్రభుత్వం వెంటనే ఈట్టి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అశోక్ పేర్కొన్నారు. వర్షాకాలం సమీపించినందును ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. దీంతో సంబంధిత జిల్లా అధికారులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.



# ఆదారాలు ఉన్నాయి....విచారణకు సిద్ధం...

చెన్నారావుపేట, జూన్ 17,ప్రభాతవార్త



భూమి రిజిస్ట్రేషన్ విషయంలో తన వద్ద పూర్తి ఆదారాలు ఉన్నాయని ఇందుకోసం తాను బహిరంగ విచారణకు సిద్ధమని చెన్నారావుపేట గ్రామానికి చెందిన చిలుకలపల్లి రాజు పేర్కొన్నారు. కాగా చెన్నారావుపేట గ్రామ సమీపంలో మృతుడు చిలుకలపల్లి నర్సయ్యకు వారసులు లేరని అతని భూమిని తాను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడంటూ ఇదే గ్రామానికి చెందిన చిలుకలపల్లి నర్సింహస్వామి చేసిన వాఖ్యలను వారు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో నర్సయ్య చనిపోయిన సమయంలో అతని కూతురు ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ప్రమీల ఆరోగ్యం బాగులేక ఆసుపత్రిలో ఉందన్నారు. అనంతరం ఇంటికి వచ్చి మిగతా కార్యక్రమాలు పూర్తి చేసిందన్నారు. కాగా కుల పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో కూతురు ప్రమీల పేరుమీద పసుపు కుంకుమల క్రింద వచ్చిన భూమిని ప్రమీల పేరా నమోదు కాగా అట్టి భూమిని ఆమె నుండి తాను నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరిగిందని రాజు వివరించారు. దీనిపై తాను గ్రామంలో గాని అధికారుల వద్ద గాని విచారణకు సిద్ధంగా ఉన్నానన్నారు.

# నర్సంపేటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో మాదన్నపేట రోడ్డు ఈద్గాయందు నర్సంపేట మండల ముస్లిం సోదరులు ఈద్-యుల్-ఆదా బక్రీద్ ప్రత్యేక నమాజును భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసమాజ్ జామే మజీద్ ఇమామ్ హబీబుర్రహ్మాన్ చదివించినారు. అనంతరం పండుగ విశిష్టతను తెలుపుతూ హజ్రాత్ ఇబ్రహీం అల్లెహి సలాం దైవ మార్గంలో చేసిన త్యాగానికి పేరుగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకుంటారు. నమాజ్ అనంతరం కుల మతాలకు అతీతంగా సోదర భావంతో పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకుంటారు. తదుపరి ముస్లిం కబ్రస్తాన్‌కు వెళ్లి చనిపోయిన బంధువులకు ఆత్మశాంతి చేకూర్చాలని వారి సమాధులపై పూలతో ప్రార్థన చేసి ఇళ్లళ్లకు వెళ్లి కూర్చొని సాంప్రదాయాన్ని అమలు చేస్తారు. పేదలకు అన్నదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖ నాయకులు తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్‌జావిద్, జమ మస్జీద్ అధ్యక్షులు మహ్మద్ నబీ, కార్యదర్శి హబీబ్, కమిటీ అధ్యక్షులు మసూద్‌అలీబేగ్‌సయ్యద్, జావేద్‌అలీ, మహ్మద్ అయూబ్, మహ్మద్ హుస్సేన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ డిషబావ, ముస్లిం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తబట్టలు ధరించి మస్జీద్‌ల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటారు. పెద్దలను తలచుకుంటారు. తీపి పదార్థాలు చేసుకొని పలువురికి పంచుతారు. ఈ కార్యక్రమంలో పాషా, జాఫర్, ఇక్బాల్, నజీర్, యాకుబ్, షబీర్, గోర్మియా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో బక్రీద్ పండుగ వేడుకలు

వెంకటాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మజీదులో గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మదీనా మజీదు వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎమ్డీ. సాదిక్, ఉపాధ్యక్షులు ఎస్‌కే నాజర్, సయ్యద్ ఖాసీం, కార్యదర్శి పఠాన్ హుస్సేన్ ఖాన్ , మత గురువు నూరిస్ ఆలం పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా బక్రీద్

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త

బక్రీద్ పర్వదిన వేడుకలను మండలంలోని ముస్లిం సోదర కుటుంబాలు ఘనంగా జరుపుకున్నాయి. పండుగ సందర్భంగా సోమవారం ఉదయం మండలంలోని వివిధ గ్రామాల నుండి గూడూరుకు తరలివచ్చిన ముస్లిం సోదరులు పట్టణ సమీపంలోని పాకాలవాగు ఒడ్డున ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పర ఆలింగనాలతో పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంధు మిత్రులతో పండుగ సంబురాలను పంచుకున్నారు.



# వెంకటాపూర్ ఎస్.ఐగా జక్కుల సతీష్

వెంకటాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండల నూతన ఎస్.ఐగా జక్కుల సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై చల్లా రాజు బదిలీపై ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లారు. కాగా కొడిశాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జంగిలి సతీష్ ను వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా ఆయన పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తానని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో గుడుంబా, గుట్కా, అమ్మకాలు నిషేధించాల న్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సతీష్ కోరారు.



# ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదు

## బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్



వరంగల్ ప్రభాతవార్త: రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి భాగం బీఆర్ఎస్వీ ఆధ్వరనంయలో కాకతీయ కళా తోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుండి తొలగించడాన్ని నిరసిస్తూ జూన్ 1వ తేదీన చేసిన కార్యక్రమానికి గాను సోమవారం పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, సొంత పూచికతలపై విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ ఇచ్చే వరకు బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం పోరాటం చేస్తుందని అన్నారు. విద్యార్థి నాయకులు బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్య కిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామిలను అరెస్ట్ చేయగా వారు సొంత పూచికత్తు పైన విడుదలయ్యారు. విద్యార్థి నాయకులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్వీ పార్టీ లీల్ సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షులు కిరణ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## అటవీ, పర్యావరణ, దేవాదాయ శాక మంత్రి కొండ సురేఖ

వరంగల్ ప్రభాతవార్త:

మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్‌లోని ఎల్బి నగర్, మట్టేవాడ, మిల్స్ కాలనీ ఈద్గాలలో నిర్వహించిన ప్రార్ధనా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖను ముస్లిం మత పెద్దలు శాలువాతో సత్కరించి గౌరవించారు. పలు రంగాల్లో ముస్లింలు ఎదు ర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోయి పరిష్కరించే ందుకు శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమాల్లో వరంగల్ ఎంపీ కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవుల, భూసార పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



## ప్రొఫెసర్ సుధాకర్

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త: అడవుల సంరక్షణ, భూసార పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ప్రొఫెసర్ సుధాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ ఎడారీకరణ, కరువు నివారణ దినోత్సవం సందర్భంగా హన్మకొండలోని న్యూ శాయంపేట బస్తీబడి ఆవరణలో ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన బస్తీ వాసుల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిధిగా ప్రొఫెసర్ సుధాకర్ హాజరై మాట్లాడారు. అడవుల ప్రాధాన్యత, భూసార సంరక్షణ, వాతావరణన్ని క్రమబద్ధీకరించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని అన్నారు. భవిష్యత్తులో కరువు నివారణ పరిస్థితి నుంచి తట్టుకోవడానికి తీసుకోవాల్సి నటువంటి పర్యావరణ జాగ్రత్తలు రోజువారి కార్యక్రమాలు యొక్క విశేషాలను తెలియజేశారు. ఆలయన్స్ క్లబ్ తరపున బూర రామచందర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సంపత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి ఆదివాసీ ఉద్యోగుల సన్మానం

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రిగా భాధ్యతలు చేపట్టిన తర్వాత గూడూరు మండలానికి తొలిసారిగా విచ్చేసిన ధనసరి సీతక్కను ఆదివాసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు వినతులతో కూడిన మెమోరాండం మంత్రికి అందజేసారు. నాలుగు రోజుల క్రితం గూడూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొంగరిగిద్ద గ్రామానికి చెందిన కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందే ఆర్థికసాయాన్ని త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మరో మృతుడు మచ్చర్లకు చెందిన సిఆర్‌టి చుంచ దేవేందర్ భార్యకు సిఆర్‌టి ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేసారు. గిరిజన సంక్షేమశాఖలో పదోన్నతులు, బదిలీల ప్రక్రియను చేపట్టాలని, గూడూరు కొమురంభీం కాలనీలో రోడ్లు, విద్యుత్ సౌకర్యాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. మంత్రిని కలిసిన వారిలో ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు అయిలబోయిన వీరయ్య, ముయ్యబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్, పెనక ప్రభాకర్, కొట్టం వీరస్వామి, చింత బాలయ్య, చాలప లక్ష్మీనర్సు, కొట్టం శ్రీనివాస్‌లు ఉన్నారు.



# ఉన్నత చదువులకోసం ఆర్థిక సహాయం చేసిన పోలిస్ బృందం

ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలోని సింగారం గ్రామనికి చెందిన ఆధివాసి విద్యార్థి ఆలం శ్వేతకు ఉన్నత చదువుల నిమిత్తం కన్నాయిగూడెం పోలీసుల బృందం ఇరవై వేల రుపాయల ఆర్థిక సహాయం చేసినారు.అలేం శ్వేతకు ప్రతిష్టాత్మకమైన నీట్ ఇంటిగ్రేటెడ్ బీఈడి,చేస్తున్నది,అలం శ్వేత కుటుంబం చదువులకు ఫిజు కట్టలేని పరిస్థితి ఉండటంతో విషయం తెలుసుకున్నా కన్నాయిగూడెం యస్ ఐ సురేష్ ఐదు వేల రుపాయలు,సీఆర్పీఎఫ్ సిబ్బంది పదిహేను వేల రుపాయలు మొత్త ఇరవై వేల రుపాయలు పోలిస్ స్టేషన్ అవరణలో శ్వేతకు పై చదుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.అనంతరం యస్ ఐ సురేష్ మాట్లాడుతు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానలకు అధిరోహించాలని అన్నారు.అలాగే మండలంలోని విద్యార్థులు చదువులు మద్యలో మానివేయకుండా చదువులు కోనసాగించాలని అన్నారు.విద్యా ద్వార మాత్రమే ఉజ్వల భవిష్యత్ నిస్తుందని అన్నారు.ఈ కార్యమంలో సివిల్,సీర్పిఎఫ్,సిబ్బంది పాల్గోన్నారు.

# పద్మావతి చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి సీతక్క

ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :

గోవిందారావుపేట మండల కేంద్రానికి చెందిన కాకినాడ ప్రసాద్ తల్లి కొత్తపల్లి పద్మావతి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. మృతురాలు కటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.






# బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం

## రాష్ట్ర స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క



మరిపెడ,జూన్17,ప్రభాతవార్త

రాష్ట్రంలో గంజాయి, మత్తు మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేస్తామని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ లతో కలసి మండలంలోని లక్ష్మాతండాకు చెందిన ఇటీవల మరణించిన బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలిక కుటుంబాన్ని అన్నివిదాల ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకొకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో అగాయిత్యాలు జరుగకుండా వాటి మూలాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని తద్వారా రాష్ట్రం శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నారు. ఏది ఏమైనా జరిగిన నష్టం పూడ్చలేనిదని దానికి బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. మంత్రి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విద్యుత్ ప్రజావాణిలో నాలుగు ధరఖాస్తులు

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గూడూరు విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో సోమవారం నిర్వహించిన తొలి ప్రజావాణిలో వినియోగదారుల నుండి నాలుగు ధరఖాస్తులు అందాయి. ఆయా సెక్షన్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణిలో గూడూరులో ఒకరు, అయోధ్యాపురంలో ఒకరు, కొత్తగూడలో ఇద్దరు ధరఖాస్తులు అందజేసినట్లు ఎడిఇ కవిత తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, మీటర్ల ఏర్పాటు, లూజ్‌పోల్స్ మంజూరు వంటి అవసరాలపై ప్రజల నుండి ఈ ధరఖాస్తులు అందాయని, అయితే ఇవి ఇప్పటికే శాఖపరంగా ప్రతిపాదన ప్రక్రియలో ఉన్నాయని, మంజూరు కాగానే త్వరలో వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎడిఇ తెలిపారు. మొదటి రోజు కారణంగా ప్రజల నుండి ఎక్కువగా ధరఖాస్తులు రాలేదని, ప్రతి సోమవారం ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎడిఇ తెలిపారు.

# మార్కెట్ కమిటీలో మండలానికి మూడు పదవులు

## వైస్‌చైర్మన్‌గా నరేష్‌రెడ్డి

గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకంలో భాగంగా గూడూరు మండలంలో ముగ్గురికి పదవులు వరించాయి. నెక్కొండ మార్కెట్ నూతన కమిటీని ప్రభుత్వం తాజాగా నియమించినట్లు అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన ఎడ్ల నరేష్‌రెడ్డిని వైస్ చైర్మన్‌గా నియమించగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సమ్మెట శ్రీనివాస్, గుండెంగ గ్రామానికి చెందిన కందిక సుమలతలను డైరెక్టర్లుగా నియమించినట్లు తెలిసింది.



నెక్కొండ మార్కెట్ కమిటీలో గత కొన్ని సంవత్సరాలుగా గూడూరు మండలానికే వైస్ చైర్మన్ పదవి దక్కుతుండగా ఈసారి కూడా అదే సాంప్రదాయాన్ని పాటించారు. కాగా మార్కెట్ కమిటీలో పదవులు పొందిన నాయకులకు పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

*పాలకుర్తి, జూన్ 17 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఫోర్‌మెన్ వీర్యానాయక్, లైన్‌మెన్ రమేష్ తో కలిసి బిల్లు కలెక్షన్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రశీదులు రాసిస్తూ మాన్యువల్ బిల్లులు వసూలు చేసే పద్ధతికి స్వస్తి పలికామని, ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సమస్యలు ఫోన్ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ చేయవచ్చునన్నారు. ఐతే ప్రస్తుతం నూతనంగా విద్యుత్ లైన్‌మెన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా ఐడీలు అందించి ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మాన్యువల్ వచ్చే రశీదులతో తప్పులు జరిగే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం మొబైల్ పేమెంట్ విధానంతో ఎలాంటి తప్పులకు అవకాశం ఉండదని, వినియోగదారుల నుంచి ఎప్పుడైనా ఎక్కడైనా ఆన్‌లైన్ పేమెంట్‌తో బిల్లులు వసూలు చేయవచ్చునన్నారు. ఆరోసీ లక్ష్మణ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 (ప్రభాతవార్త) :*



బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ జూన్ 1వ తేదీన చేసిన కార్యక్రమానికి గాను పోలీసులు అక్రమంగా కేసు నమోదుచేసి అరెస్టు చేసి సొంత పూచికత్తులపై విడుదల చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్య యుతంగా చేసిన నిరసనకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కాకతీయ కళాతోరణంపైన మాట్లాడే స్వేచ్ఛ ఇక్కడి ప్రజలకు లేదా అని ప్రశ్నించారు. కాకతీయ కళాతోరణం జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రెండులక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటున్నారని, ఇంటర్వ్యూల్లో సైతం సీఎం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ వచ్చే వరకు బీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగం పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థి నాయకులు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామిలను అరెస్టుచేయగా వారు సొంత పూచికత్తుపై విడుదలయ్యారు. విద్యార్థి నాయకులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్‌పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షులు కిరణ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రవైద్యచికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

*భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :*

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఈ నెల 20వ తేదీన మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఉచిత నేత్రవైద్యచికిత్స శిబిరం నిర్వహించబడుతుందని ఆ సంఘం అధ్యక్షుడు జీ.భూషణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు తమ వద్ద గల ఈహెచ్ఎస్(హెల్త్‌కార్డు కలిగిన వారు) కార్డులను తీసుకుని శిబిరంకు రావాలని పరీక్షల అనంతరం చికిత్సకు అర్హులైన వారిని ఆ రోజు సాయంత్రం హైదరాబాద్ ఆసుపత్రి వారే ఉచితంగా తీసుకుని వెళ్లి తీసుకువస్తారని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జీ.వెంకన్న, ఎస్.హనుమంతరావు, ఎం.ఏ.ఖాదర్ ఉన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

*పాలకుర్తి, జూన్ 17 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంతోని ముస్లిం సోదరులు ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు కూడా ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సర్వర్, కార్యదర్శి ఇమామ్, కోశాధికారి బాబ్‌ఖాన్, పాలకుర్తి మండల అధ్యక్షుడు ఎండి.వహీద్, కార్యదర్శి జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ఎండి.సలీం, గౌరవ అధ్యక్షులు అబ్బాస్ అలీ, మాజీ కోఆప్షన్ సర్వర్‌ఖాన్, రాజ్‌మహ్మద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బక్రీద్ వేడుకలు

*పాలకుర్తి, జూన్ 17 (ప్రభాతవార్త) :*



బక్రీద్ పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ మండల నాయకులు మహ్మద్‌యాకూబ్ తేనీటి విందు ఇచ్చారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ విజయేందర్‌రెడ్డి, కొడకండ్ల మండలపార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, మాజీ వార్డుసభ్యుడు కమ్మగాని రమేష్, పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, కమ్మగాని శోభన్‌బాబు, సలేంద్ర సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్‌నెంబర్ 14 కెబిఆర్ పార్కు కు ఎదురుగా హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఎస్‌సీ) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీయస్ఏటి) 2024-25 విద్యాసంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సోమవారం నుంచి జూలై 10వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 27 రోజున ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి ఎస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్‌లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ గౌరవ సంచాలకులు డాక్టర్ కె.జగన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*

బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాలను మననం చేసుకున్నారు. ముస్లిం మత పెద్దలు సందేశం ఇవ్వగా చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. సర్వ మానవ సమానత్వానికి ఈ పండుగ ప్రతీకగా మతపెద్దలు వివరించారు.





# స్నేహితురాలికి బాల్యమిత్రుల ఆపన్నహస్తం

*లింగాలఘణపురం, జూన్ 17 (ప్రభాతవార్త) :*



లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న 2004-05బ్యాచ్‌లో రిజ్వాన్ అనే స్నేహితురాలికి క్యాన్సర్ రావడంతో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ స్నేహితురాలికి ఎలాగైనా సహాయం చేయాలని అనుకుని అందరూ కలిసి రూ.34వేలు ఆర్థికసాయం అందచేశారు. తోటి స్నేహితురాలు ఆపదసమయంలో ఆర్థికసాయం అందించడంపట్ల స్థానికులు అభినందనలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో బాల్య సతీష్ చిటుకుల అశోక్, పిల్లి భరత్, పెండ్లి అశోక్, గైని సంపత్, బొట్ల శారద, బండ శ్రీను, గండి ప్రవీణ్, చిలుక నరేష్, బేతి భాస్కర్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

*రఘునాథపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త) :*



బక్రీద్ పర్వదినాన్ని రఘునాథపల్లి మండలకేంద్రంతోపాటు మండలంలోని ఖిలాషాపురం, ఫతేషాపురం, కంచనపల్లి ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. ఈద్ ఆల్ ఆదా ను పురస్కరించుకుని చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. దీంతో ఈద్గాల వద్ద సందడి వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. ఈ ప్రార్థనలో మత గురువు రిజ్వాన్ అహ్మద్ బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను గురించి బోధనలు చేశారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలందరు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎదురుపడిన ప్రతీ ఒక్కరిని ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ జడ్పీటీసీలు లింగాలజగదీష్‌చందర్‌రెడ్డి, మారపోడు రాంబాబు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదీనా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, మహ్మద్ బాసు, నవాబు, మహ్మద్ దస్తగిరి, అబ్బాస్, నబి, సాదిక్, అజ్మత్, ఉస్మాన్, షబ్బీర్, సర్వర్‌మియా, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

*చిల్పూర్, జూన్ 17 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలంలోని చిన్నా పెండ్యాల గ్రామానికి చెందిన ఆమంచ లింగయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం లింగయ్య కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం రూ.20వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో గజ్జల దామోదర్, పేరాల నాగభూషణం, ఆమంచి జ్ఞానేశ్వర్, లక్ష్మయ్య, పేరాల కుమారస్వామి, సామల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని పీడీఎస్యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొమ్ముక రవి అన్నారు. జీవో నెంబన్-1 ఉల్లంఘిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్, స్టేషనరీను పాఠశాలలో విక్రయిస్తున్న తక్షణమే వారిపై చర్య తీసుకొని విద్యాశాఖ అధికారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొమ్ముక రవి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జీవో నెం.1లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందని ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్




యూనిఫామ్, టై, బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణంలో విక్రయాలు చేయరాదని స్పష్టంగా ఆదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ స్కూల్ గదిలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్లు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా క్షణమే అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాలని నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, వెంకటేషన, బాలు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అవకతవకలపై విచారణ చేపట్టాలి: జన్ను రమేష్

*చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త*



నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రవేశం పొందేందుకు జాతీయ స్థాయిలో జరిగిన ప్రవేశ పరీక్షల పేపర్ లీకై అవకతవకలు జరుగడం సిగ్గుచేటన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. విద్యారంగాన్ని గాడిలోని పెట్టలేని ప్రభుత్వాలు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. అవతవకలకు పాల్పడిన వారిపై క్రిమినెల్ కేసు నమోదు చేసి విద్యార్థులను న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామన్నారు.

## ఆర్ఎంపి పిఎంపిలపై దాడులను ఆపాలి

*దుగ్గొండి, జూన్ 17, ప్రభాతవార్త*




గ్రామాల్లో ఆర్ఎంపి, పీఎంపిలపై దాడులను ఆపాలని ఆర్ఎంపిల సంఘం మండల శాఖ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆర్ఎంపి పీఎంపిల మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రైవేటు ఆసుపత్రులను బంద్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎంఎ, టీఎస్ఎంసి, ఎన్ఎంసిలపై దాడులకు నిరసనగా బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పాలడుగుల సాంబయ్య, కార్యదర్శి పలడుగుల జీవన్, కోశాధికారి శ్రీధర్, సహాయ కార్యదర్శి గోపగాని కిరణ్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి బిక్షపతి, కమిటీ సభ్యులు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ నూతన కమిటీ ఏర్పాటు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 :*

మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సోమవారం ఆ యూనియన్ జిల్లా అధ్య క్షులు ఆర్.మధు సూదన్‌రెడ్డి తెలిపారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జల్లా అశోక్, బొల్లం మల్సూ ర్‌లను ఎన్నుకున్నట్లు వారితో పాటు సహాయ కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వేల్పుల జానయ్య, కోశాధికారిగా జంపాల యాకయ్యలతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంకు శ్రావణ్‌శాస్త్రికి ఆహ్వానం

*నెక్కొండ, జూన్ 17, ప్రభాతవార్త*



ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవీఎఫ్ఏ ఆధ్వర్యంలో ఈ నెల 23న న్యూడిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్ల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. న్యూడిల్లీలోని ప్రఖ్యా ఇంటర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్యూలో నిర్వహించనున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుండి వేద జ్యోతిష పండితులు హాజరవుతున్నారు. ఆధునిక సమాజంలో ప్రజలకు ఎదురవుతున్న సవాళ్లకు జ్యోతిష శాస్త్రం తమ పరిధిలో నూతన పరిష్కారాలు కనుగొనే దిశగా చర్యలు సాగనున్నాయి. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఎ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణన శాస్త్రీ అప్పటి నుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్‌గా సేవలందిస్తున్నారు. వివాహ సమయం- జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. జాతక సమస్యలు-జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై తర్ఫీదు పొందుతున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్కుమార్(శ్రవణ్‌శాస్త్రీ)కి తెలంగాణ ప్రాంతం నుంచి డిల్లీ సదస్సుకు హాజరవుతున్న నలుగురిలో తనకు ఒక్కరిగా అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అరుదైన అవకాశం కల్పించడంలో సహకరించిన నిర్వాహకులకు శనివారం శ్రావణ్ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీలో ఈ నెల 21, 22వ తేదిలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ బృందం పాల్గొననున్నట్లు తెలిపారు.

## పాయం మాతృమూర్తికి నివాళులు అర్పించిన తుళ్ళూరి

*అశ్వాపురం,జూన్17,ప్రభాతవార్త.*

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ సోమవారం ఉదయం పరమపదించారు.ఆమె మరణవార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు వేములపల్లి రమేష్ వలబోజు మురళీకృష్ణ మృతురాలి పార్ధివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## అంగన్వాడి సెంటర్‌లకు వస్తువుల వితరణ

*నర్సంపేట, జూన్ 17, ప్రభాతవార్త*



నర్సంపేట అంగన్వాడీ సెంటర్-2లో పిల్లలకు అవసరమైన కుర్చీలు, ఫ్యాన్లు, ట్యూబ్లెట్, ఆట వస్తువులతో పాటు పలు రకాల వస్తువులను చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెండెం శివానంద్ వితరణ చేశారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌కు సహకారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వం సహకారాలతో పాటు, దాతల సహకారం కూడా తప్పనిసరి అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా మరింత ముందుకు వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ టీచర్ గొర్రె రాధ, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, పాలడుగుల రాంబాబు, పుల్లూరి రాజుగౌడ్, గడ్డమీది సతీష్, రామగోని సౌందర్య, హెల్పర్ కమితతో పాటు అంగన్వాడీ పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

*చెన్నారావుపేట, జూన్ 17, ప్రభాతవార్త*



ముస్లింలకు అతి పవిత్రమైన బక్రీద్ పండుగ(ఈదుల్ జుహ) వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకునా్రు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం మత పెద్దలు ఖురాన్‌లోని ప్రవచనాలను ఉపదేశించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తదనంతరం ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాను స్మరించుకుంటూ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక నమాజ్‌ను చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుసుకున్నారు. సాయంత్రం వేళలో గొర్రెల, మేకలను బలిచ్చి కుర్బాని మాంసాన్ని పేదలకు, బందువులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘాల మండల అధ్యక్షుడు మమహ్మద్ అయ్యూం, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, వహీద్, జావిద్, ఇజాజ్, అహ్మద్, ఖయాజ్, హయాజ్, అంకూస్, బాషా, యాకుబ్ పాషా, రజాక్, ఫయాజ్, అన్వర్, నిజాం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవహింస చేసిన వారిపై కేసు నమోదు

*ఖానాపురం, జూన్ 17, ప్రభాతవార్త*

మండలంలోని బుదరావుపేట గ్రామంలో సోమవారం జీవహింస చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుదరావుపేట గ్రామానికి చెందిన జాన్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంటి వద్ద వద్ద జీవాలను ఎలాంటి అనుమతులు లేకుండా మరో నలుగురు వ్యక్తులతో కలిసి కట్ చేస్తున్నారన్న సమాచారం మేరకు వెళ్లగా వారిని పట్టుకొని గ్రామపంచాయతీ సెక్రటరి రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

# వరి సాగుకు ఆయకట్టు రైతులు ముందస్తు సిద్ధం కావాలి

**-తక్కువ సమయంలో వచ్చే వరి పంటను వేయాలి**

**-రైతు వేదిక భవనంలో ఆయకట్టు రైతుల నిర్ణయం**

**-గణప సముద్రం నీటి విడుదల**

*గణపురం, జూన్ 17, ప్రభాతవార్త*



గణప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులు వరి సాగుకు రైతులు ముందస్తు సిద్ధం కావాలని మండలకేంద్రంలోని కాకతీయుల గణపసముద్రం ఆయకట్టు పరిధిలో రైతులందరూ సోమవారం సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మాణం చేశారు. 140రోజుల కాల పరిమితి గల బీపీటి లాంటి సన్న వరి ధాన్యం మాత్రమే నార్లు పోసి నాటు వేయాలని సొసైటి వైస్ ఛైర్మన్ సిరిగినేని బాబురావు కోరారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో గణపసముద్రం ఆయకట్టు పరిధిలోని ముఖ్య రైతులు సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వర్షాకాలం పండించే పంటల సాగుపై తూముల నుండి కాలువలకు నీటిని విడుదల చేసే అంశంపై చర్చించి సోమవారం కాలువలకు నీటిని విడుదల చేయాలని, నవంబర్ మాసం లోపు పంటలు వరి కోతలు మొత్తం పూర్తి చేసుకోవాలని నిర్ణయించుకొని తీర్మాణం చేసి సంబంధిత ఇరిగేషన్ అధికారులకు నివేదించగా రైతుల అభీష్టం మేరకు సోమవారం గణపసముద్రం తూముల ద్వారా లేదా నీటిని కాలువలకు వదిలారు. మళ్లీ డిసెంబర్ నెలలో యాసంగి వరి నార్లు పోసే విధంగా రైతులందరూ సన్నద్ధం కావాలని వారు సూచించారు. నిర్ణీత కాలవ్యవధిలో వరి పంటలను పండించే రైతులకు దిగుబడులతో పాటు పంట నష్టం జరగకుండా ఉంటుందని, ప్రతి రైతు తనకు తాను సిద్ధమవుతూ ఇతర రైతులను సన్నద్ధం చేసుకోవాలని తద్వారా వాతావరణ విపత్కర పరిస్థితిని అధిగమించి అధిక దిగుబడులను సాధించవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ గుర్రం సురేష్ గౌడ్, గణప సముద్రం ఆయకట్టు రైతులు గోరంట్ల ప్రశాంత్, పచిమట్ల స్వామి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కొసిరెడ్డి వెంకటరమణా రెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, చింతనిప్పుల మధు, మంద అశోక్, మేకల దుబ్బులు, బానోత్ రాజు, నారగాని సురేష్ గౌడ్, దయ్యాల భద్రయ్య, మామిండ్ల సారంగపాణి తదితర రైతులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## శిక్షణ తరగతులకు హాజరైన బోగ రమేష్

*భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త*



ఒరిస్సా పూరిలోని గాంధీ లేబర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు భూపాలపల్లి ఏరియా నుండి కేటికే 5వ గనికి చెందిన ఉద్యోగి భోగ రమేష్ హాజరయ్యారు. ఈనెల 17 నుండి 22 వరకు జరిగే శిక్షణ తరగతులకు కేటికే 5వ గనిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భోగ రమేష్‌ను సింగరేణి యాజమాన్యం పంపటం జరిగింది. ఉద్యోగికి యాజమాన్యంకు గల సంబంధాలు, సమయం యొక్క విలువ, ఉత్పత్తి దానితో ముడిపడి ఉన్న అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుండగా భోగ రమేష్ హాజరయ్యారు. కాగా సింగరేణిలోని 11 ఏరియాల నుండి 11 మంది శిక్షణకు హాజరు అయ్యారు.

## డయల్ 100కు వింత కాల్..!

**-కొడుకు స్కూల్‌కి వెళ్లడం లేదంటూ తండ్రి ఫిర్యాదు**

**-షాక్ తిన్న పోలీసులు**

*భూపాలపల్లి రూరల్, జూన్ 17, ప్రభాతవార్త*

ఎమర్జెన్సీ కాల్ డయల్ 100కు సోమవారం మున్సిపాలిటీలోని పుల్లూరి రామయ్యపల్లెకు చెందిన వ్యక్తి తన కుమారుడు 9సంవత్సరాల అబ్బాయి స్కూలుకు పొమ్మంటే వెళ్లడం లేదని డయల్ 100కి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కంగుతిన్న పోలీసులు తన కుమారుడిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు రమ్మని బదులిచ్చారు. డయల్ 100కు ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సదరు వ్యక్తి ఫోన్ కాల్ మొత్తంగా చర్చనీయమైంది.

## సెక్యూరిటి ఏజెన్సీపై సిబిఐ విచారణ జరపాలి

*భూపాలపల్లి, జూన్17, ప్రభాతవార్త*



సతీష్ సెక్యూరిటి ఏజెన్సీపై సిబిఐ విచారణ జరపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటి గార్డుగా పనిచేస్తున్న కటకం సతీష్ అనే వ్యక్తి మున్సిపాలిటి నుండి తప్పుడు అనుభవం ఉన్నట్లు డాక్యుమెంట్స్ సంపాదించి రామగుండం 2 ఏరియాలో సతీష్ సెక్యూరిటి అండ్ సివిల్ సర్వీసెస్ పేరు మీద సింగరేణి అధికారుల సహకారంతో కాంట్రాక్ట్ సంపాదించినట్లు పేర్కొన్నారు. తప్పుడు ధృవీకరణ పత్రాలతో వేల కోట్ల ప్రజాధనంను లూటి చేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై సమాచార హక్కు చట్టంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. సింగరేణి అధికారుల అండతో తప్పుడు పత్రాలను సృష్టించి కాంట్రాక్ట్ పొందినట్లు విచారణలో తేలిందన్నారు. మున్సిపల్ అధికారుల నుండి తప్పుడు పత్రాలను సృష్టించి కాంట్రాక్ట్‌ను దక్కించుకోని 22 మంది వ్యక్తుల నుండి అక్రమంగా 44 లక్షలను వసూలు చేయటం జరిగిందని అన్నారు. ఈ విషయంలో సీబీఐతో విచారణ జరిపించాలని మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు.

## త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్

**-కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్**

*చిట్యాల, జూన్ 17, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని మజీద్ ఏ కౌసర్ ఆవరణలోని ఈద్గాలో ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నవాబుపేట, ఏలేటి రామయ్యపల్లి, తిరుమలాపురం గ్రామాలకు చెందిన సుమారు 150మంది ముస్లీంలు పాల్గొని బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్ ప్రవక్త బోధనలను పాటించాలని సూచించారు. ముస్లీంలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో బక్రీద్ ఒకటని చెప్పారు. సాటివారిపై దయ, కరుణ చూపాలని పేర్కొన్నారు. సంపాదించిన సంపదలో ఇతరులకు పంచిపెట్టే దాతృత్వం ప్రతి ముస్లీం సోదరుడు అలవర్చుకోవాలని కోరారు. సమావేశంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అజ్మత్ మియా, జనరల్ సెక్రటరీ హైదర్ పాషా, ఉపాధ్యక్షులు షఫీ పాషా, సహయ కార్యదర్శి అక్బర్, ట్రెజరర్ షేక్ హుస్సేన్, కమిటీ సభ్యులు శంషుద్దీన్, అంకూస్, మున్నీర్, సాజిత్, ఉమఫ్ ఆరిఫ్, సలీం, జలీల్, యూసఫ్ఖ, అంకూస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలింగనం చేసుకొని, పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డబుల్‌బెడ్ రూమ్ బాధితుల ధర్నా

**-మద్దతు తెలిపిన బిఆర్ఎస్, డిఎస్పి**

*భూపాలపల్లి రూరల్, జూన్ 17, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన భాస్కర్ గడ్డలోని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన మాకు కేటాయించాలని భూపాలపల్లి జాతీయ ప్రధాన రహదారిపై సుమారు 200మంది బాధితులు ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పలు పార్టీల నేతలు చేరుకొని మద్దతు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదవారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈధర్నాతో ప్రధాన జాతీయ రహదారి సుమారు 10కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## ఘనంగా బక్రీద్

*పినపాక, జూన్ 17, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పినపాక, జానంపేట, ఇ.బయ్యారం, దుగినేపల్లి గ్రామాల్లో బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపులగా మసీదు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఇ.బయ్యారం, జానంపేట, పినపాక మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ధార్మికోపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్‌ను జరుపుకున్నారు. త్యాగ నిరతికి బక్రీద్ నిదర్శనమని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనార్టీలంతా భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దానగుణం, సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్‌లో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

# అవార్డు గ్రహీతను సన్మానించిన గృహనిర్మాణ వ్యాపారులు

*కాటారం, జూన్ 17, ప్రభాతవార్త*



జాతీయ సేవారత్న అవార్డు గ్రహీ కొట్టె సతీష్‌ను కాటారం మండల గృహ నిర్మాణ వ్యాపారుల సంఘం యజమానులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..గారెపల్లికి చెందిన కొట్టె సతీష్ స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థను స్థాపించి, స్వచ్ఛంధ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. సేవలను గుర్తించి జాతీయ స్థాయిలోని బహుజన సాహిత్య అకాడమీ వారు 2024సంవత్సరానికి గాను జాతీయ సేవారత్న అవార్డును మహారాష్ట్ర పుణేలో ప్రధానం చేశారన్నారు. ఈయొక్క అవార్డు రావడంతో వారిపై మరింత బాధ్యత పెరిగిందని, రాబోయే కాలంలో కాటారం మండలంలో మరిన్ని సేవలు చేయడానికి స్వయంకృషి స్వచ్ఛంధ సంస్థ ముందుంటుందని కొట్టె సతీష్ తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత కొట్టె సతీష్‌ను కాటారం గృహ నిర్మాణ యజమాన సంఘం అధ్యక్షులు బొమ్మన రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈకార్యక్రమంలో తాటి బాపు గౌడ్, తెప్పెల శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ ప్రభాకర్ రెడ్డి, ఐత వెంకన్న, చీర్ల సంతోష్, మారగాని సంతోష్, మద్ది సంపత్, గోడు రాజబాపు, గుండా శరత్, పట్టెం రాజు, రామగిరి ఉదయ్, వసునూటి శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# దైవస్వరూపిని మొదటి వార్షికోత్సవం

**-పాల్గొన్న ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్,జూన్17,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని నందినగర్‌లో దైవస్వరూపి ప్రార్థన మందిర మొదటి వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆద్యాత్మిక భక్తి అనేది మనిషి సన్మార్గంలో నడిపించడాఇనికి ఉపయోగపడుతుందని దైవత్వం అనేది మంచి మనస్సుతో సమాజానికి మేలు జరుగుతుందన్నారు. చెడు అలవాట్లు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడానికి దోహదపడుతందన్నారు. ఈ సందర్భంగా ఈ



ప్రాంత్రంలో సేవలందిస్తున్న చర్చి పాస్టర్ కృపాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు విజయమ్మ, పోతురాజు, చుక్కల ఉదయ్‌చందర్, కాట భాస్కర్, చరణ్‌గౌడ్, తిప్పర్తి శ్రీధర్, వెంకన్న, నర్సింహ, సంతోష్, రామచంద్రు, రాజు, వినయ్, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

మహబూబాబాద్,జూన్17,ప్రభాతవార్త



జిల్లాలోని ముస్లిం సొదరులు బక్రిద్ పర్వదినాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఉదయాన్నె నూతన వస్త్రాలు ధరించి తమ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న ఈద్గాలో మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం తమ పూర్వీకుల సమాదిల పై పూలు చల్లి వారిని స్మరించుకున్నారు. బందుమిత్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రత్యేక వంటలు చేసి విందు ఆరగించారు. తమ సొంత డబ్బులతో యాటపోతును కొని దాన్ని మూడు బాగాలు చేసి ఒక బాగం వారికి రెండు బాగాలను ఇతరులకు దానం చేశారు. దీన్నె ఈదుల్ ఖుర్బాని అని పిలుస్తారు. ప్రతి ముస్లిం తమ జీవితంలో ఒక్కసారైనా హాజ్‌యాత్ర చేయాలన్నది వారి కొరిక. ఈ మాసంలోనే హాజ్‌యాత్రను ప్రారంభిస్తారు. త్యాగనిరతితోపాటు మనోవాంఛ, స్వార్ధం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద పండుగలోని ప్రధాన పరమార్ధం దాగి ఉందని ముస్లింల ప్రగాఢ నమ్మకం. ఈ ప్రార్ధనల్లో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

కురవి,జూన్17,ప్రభాతవార్త



విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని విద్యుత్‌శాఖ ఏడిఏ రమేష్ అన్నారు. సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ జెపి రావు, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తిరుపతి, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాయం రాములమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందగా .. మృతదేహాన్ని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయం కుటుంబసభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారిసూర్యచంద్రరావు, నర్సాపురం మాజీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, ఆకారపు శ్రీనివాసాచారి, టీ.మునేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రక్షాళనా జరిగినా..విధుల నిర్వహణ మార్పు రాదాయే!

**-గత ఎన్నికల ముందు బదిలీలు**

**-విధుల్లో చేరినోళ్ళ చర్యలు శూన్యం**

పరకాల-ప్రభాతవార్త:

పరకాల సెగ్మెంట్ పరిధిలో ప్రభుత్వ ఆధీనంలోని పలు శాఖల అధికారులను బదిలీ చేసి కొత్తవారిని నియమించారు.అయినా విధుల్లో చేరిన ఆ అధికారులు తమ సత్తాను చూపకపోవడంతో ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు.పరకాలలో విధులు నిర్వహించిన అధికారులందరిది ఒకే రకమైన విధానం అని అంటున్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించకుండా తానొవ్వక పొప్పించక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి అన్న తరహాలో కొత్తగా చేరిన అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.అదే తరహాలో యధా రాజా తదా ప్రజ అన్న చందంగా అధికారుల వైఖరి కొనసాగుతోందని పలువురు అసహ్యించుకుంటున్నారు.పరకాల పరిధిలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నప్పటికీ వాటికి ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా పక్కన పెట్టారు.స్థానిక ఎమ్మెల్యే ముందు నువ్వు లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించి ఆ ప్రాంతవాసులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.అయినా ఇప్పటివరకు ఎమ్మెల్యే ఆదేశాలు అమలు కాకుండా బేఖాతర్ అయ్యాయి.బదిలీపై వెళ్లి ఇక్కడికే చేరుకున్న సిబ్బంది పరకాలలో అత్యధికం,ఇల్లు విధులు నిర్వహించరు.వాటిని అమలు పరచడానికి చర్యలు తీసుకోరు.ఇదీ పరకాల పురపాలక సంఘంలో ప్రధానంగా జరుగుతున్న తంతు.ప్రభుత్వ ఆధీనంలోని వివిధ శాఖల్లో విధుల్లో చేరిన అధికారులు సైతం తమ మార్క్‌ను చూపించకపోవడం ప్రజా పాలనా వ్యవస్థను సాక్షాత్కరింప చేస్తోందని పరకాల నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు.ఆయా శాఖల అధికారులు తనిఖీలు గానీ,సందర్శనలు చేసిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇది పరకాలలో ప్రజాపాలన తీరు.

# మసీదుల్లో ముస్లీం సోదరుల ప్రార్ధనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బక్రీద్ పర్వదినం సందర్భంగా లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న మసీదుల్లో ముస్లీంలు సోమవారం ప్రార్ధనలు నిర్వహించారు. బక్రీద్ త్యాగానికి, సత్యానికి ప్రతీక అని, మహ్మద్ ప్రవక్త బోధించిన సమైఖ్యతను సహోదర భావాన్ని అందరూ ఆచరించాలని హీమాం ముస్లీంలకు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లీంలు ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్ధనలో ముస్లీంలు షాజహాన్, రబ్బాని, అక్బర్, అంజర్, అమాన్, మస్తాన్, సలీం, సంసుద్ధిన్, యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సొమ్ము తిరిగి చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దళిత బంధు పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితుల వద్ద తీసుకున్న సొమ్మును తిరిగి చెల్లించాలని దళిత హిందూ మాలనాడువెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు. ఆ సంఘ సమావేశం సోమవారం రేగుబల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అమాయక దళితుల వద్ద దళిత బంధు పథకం పేరుతో రెండు పార్టీలు డబ్బులు వసూలు చేశాయని, ఇంత వరకు దళితులకు ఎటువంటి పథకాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి డబ్బులు వారికి తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో సంఘం తరుపున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఆ సంఘ నాయకులు కన్నయ్య, నర్సింహారావు, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**-సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లింలు**

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త



బక్రిద్ పండుగ వేడుకలను మరిపెడ పట్టణకేంద్రంలో ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం ఉదయాన్నె నూతన వస్త్రాలు ధరించి సమీపంలోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా బది ఉజ్జమా మాట్లాడుతూ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రిద్ పండుగను జరుపుకుంటారన్నారు. చిన్నా, పెద, ధనిక, బీద తారతమ్యం లేకుండా పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకుంటామని అన్నారు. దువా అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలి

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త



గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్కకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు అందేలా చూడాలన్నారు. సమ్మెకాలంలో పాల్గొన్న 24రోజులు పూర్తి వేతనం చెల్లించాలన్నారు. ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, కూరగాయాల బిల్లులు ప్రతి నెలా చెల్లించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మెనూ చార్జీలను వెంటనే పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపూర్ణ, జ్యోతి, కళ, శారధ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట రోటరీ క్లబ్‌కు మూడు అవార్డులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్17,ప్రభాతవార్త



మహబూబాబాద్ రోటరీక్లబ్ చేసిన సేవలకు 2023-24గాను మూడు అవార్డులను సొంతం చేసుకుంది. భద్రాచలంలోని సీతారామ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రాథమిక విద్య, అక్షరాస్యత, పర్యావరణం, శాంతిస్థాపన, సంఘర్షణల నివారణ తదితర కార్యక్రమాలకు గాను మానుకోట రోటరీక్లబ్‌ను అవార్డులు వరించాయి. ఈ మేరకు రోటరీక్లబ్ అధ్యక్షుడు కొడారి నాగేందర్‌రావు, కార్యదర్శి గూడూరు నాగేశ్వర్‌రావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ బుసిరెడ్డి శంకర్‌రెడ్డిలు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను రోటరీక్లబ్ మహబూబాబాద్ వ్యవస్థాపక అధ్యక్షులు మాలే నాగేశ్వర్‌రావు, జిల్లా బాధ్యులు వద్దుల సురేందర్‌రెడ్డి, డాక్టర్ డోలి సత్యనారాయణ, బిక్కి వెంకటేశ్వర్లు, పొక్కుల సదానందం, రోటరీక్లబ్ సభ్యులు అభినందించారు.

## జన్మదిన వేడుకలో మంత్రి సీతక్క

దంతాలపల్లి,జూన్ 17, (ప్రభాతవార్త



మహిళా కాంగ్రెస్ మండల నాయకురాలు కోరబోయిన గిర్వాణి జన్మదిన వేడుకను మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి రాష్ట్రపంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖమంత్రి దనసరి సీతక్క,ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్,మహబాబ్ ఎంపి బలరాం నాయక్,రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డిలు హాజరై జన్మదిన కేక్‌ను కట్‌చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి మండలానికి విచ్చేసిన మంత్రి సీతక్క,ఎంపి బలరాం నాయక్‌లను శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్,నూకల శ్రీరంగారెడ్డి, రామ్‌లాల్, లింగారెడ్డి,గురుపాల్‌రెడ్డి,కొమ్మినేని సతీష్,సంపెట రాము, కొమ్మినేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

చిన్నగూడూరు,జూన్17,(ప్రభాతవార్త



మండలకేంద్రంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం మతస్తులు, మత పెద్దలు స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని ఉదయాన్నే ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి వారిని స్మరించుకున్నారు. బాసిద్ మున్వర్‌బేగ్, మోసిన్, జాని, హోలి, సైదులు, ముస్తాఫా, రఫి తదితరులు పాల్గొన్నారు.

## ఈ తుంగకు..రెండు వర్షాకాలంలో వయసు!

**-గాలి మూసుకుపోయిన పట్టించుకోరు**

**-సఫాయి జవానులకు చెప్పిన శూన్యం**

పరకాల-(ప్రభాతవార్త:

పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో వరద నీరు నిలిచి తుంగ పెరిగిపోయింది.రెండు వర్షాకాలంలో పాటు అక్కడ మొలిచిన దొంగ నడిచే దారిని మూసివేసింది.ఆ తుంగను తొలగించాలని ఆయా ప్రాంత సఫాయి జవానులకు చెప్పినప్పటికీ చర్యలు శూన్యం.అక్కడ సమస్య అనునిత్యం వార్తల్లో వినిపిస్తున్నా కనిపిస్తున్నా కమిషనర్‌కు చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదని ఆయా ప్రాంతవాసులు దుయ్యబడుతున్నారు.పురపాలక సిబ్బంది కేవలం వేతనాలకే తప్ప విధులకు కాదని పురాజనులు బాహాటకంగా ఆరోపిస్తున్నారు.సానిటేషన్ అనే ఈ భాగం ఇక్కడ పనిచేస్తోందా అనే సందేహాలు అనేకం.ఆ సిబ్బంది పురపాలక సంఘం పరిధిలోని అన్ని ప్రాంతాలలో ప్రతిరోజు పర్యటించి,సమస్య ఉన్న ప్రాంతాలపై నివారణ చర్యలు చేపట్టాల్సి ఉండగా కేవలం హోదాతోనే వారు విధులు సరిపెట్టుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.సైడ్ డ్రైనేజీలు మూసివేసి ఆక్రమించినా సానిటరీ వ్యవస్థ,సఫాయి జవాను పట్టించుకోరు.వారితో ములాఖత్ హాయ్ చూసి చూడనట్లు నిమ్మ కుండి పోతున్నారని పురజనులు ఆరోపిస్తున్నారు.పరకాలలో లోతట్టు ప్రాంతాలలో ఒకటైన మమతానగర్ రెండు వర్షాకాలంలో పెరిగిన తుంగను పురపాలక సంఘం,సానిటేషన్ సిబ్బంది, సాఫియి జవాన్‌లు పట్టించుకోకపోవడం వారి విధి నిర్వహణకు దర్పణంగా నిలుస్తోంది.ఆ అధికారులు తీరును మార్చడానికి ఎవరేవరూ రావాలి?

## త్యాగాన్ని స్మరిస్తూ భక్తి శ్రద్ధలతో బక్రీద్

**-ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**-ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు**

పరకాల-(ప్రభాతవార్త:



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను సోమవారం పరకాల డివిజన్ పరిధిలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.అల్లా తమను చల్లగా చూస్తాడు అని విశ్వసిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఉదయం నుంచి ముస్లింలు నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ఖురాన్‌ను పఠించి అల్లా పేరిట గొర్రెలను బలిదానం



ఇచ్చారు.ముస్లిం సోదరులు బక్రీద్ సంబర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముస్లింలు రంజాన్ పండుగ తర్వాత బక్రీద్‌కు రెండో ప్రాధాన్యత ఇస్తారు.ముస్లింలు ఈద్గాలో నమాజ్ నిర్వహించారు.బక్రీద్ పండుగ సందర్భంగా మసీదులు ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు.ధనికులు పేదలు అనే తారతమ్యం లేకుండా సమాజంలో అందరూ ఒకటే అనే భావన కలగాలని మత పెద్దలు బోధించారు.అంతా ఒకటే అనే భావన ప్రేమాభిమానాలు సమైక్యత సామరస్యాలు నెలకొల్పడంలో పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు.మనిషి జీవితంలో కనీసం ఒక్కసారైనా హజ్ యాత్ర వెళ్ళాలనేది ఇస్లాంలో నిబంధన అని తెలిపారు.ఆర్థిక స్తోమత గల ప్రతి ఒక్కరూ పేదలకు దానధర్మాలు నిర్వహించి ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.చనిపోయిన వారికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.బక్రీద్ పండుగలో మరొక ముఖ్యమైనది ఇబ్రహీంను స్మరిస్తూ గొర్రెపోతు బలిదానం ఇచ్చారు.బలిదాన్ నుంచి గొర్రెపోతులలో ఒక భాగాన్ని పేదవారికి దానం చేశారు.బలిదానం ఇచ్చేందుకు సిద్ధమైన ఇబ్రహీం ఇస్మాయిల్‌ను తలుచుకుంటే పాయసం బిర్యానీ ప్యాకెట్‌లు దుస్తులు నిత్యావసర సరుకులను ముస్లిం పేదవారికి దానం చేశారు.పట్టణంలో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు పరకాల పట్టణంలో సీఐ రవి రాజు ఆధ్వర్యంలో పకడ్బందీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.పండుగ ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.

## చిన్నారిని ఆశీర్వదించిన నాగుర్ల

పరకాల,జూన్ 17, (ప్రభాతవార్త

పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి-వెంకటేశ్వర్లు మనుమరాలు సాన్వి జన్మదిన వేడుకకు హాజరై చిన్నారిని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మనన గందే వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సాయి తిరుపతి రెడ్డి, గొర్రె స్రవంతి రాజు, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, ఏకు సుభాష్, యూత్ నాయకుడు ఇంగిలి వీరేష్, నాగుర్ల యువసేన నాయకులు బాదరాగాని రాకేష్ పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## ఎస్సీసెల్ గ్రామశాఖ అధ్యక్షునిగా తూళ్ళ వెంకన్న

నెల్లికుదురు,జూన్ 17, (ప్రభాతవార్త



మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాజులకొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా తూళ్ళ వెంకన్నను ఏకగ్రీవంగా నియామకం చేసి,నియామక పత్రాన్ని అందచేసినట్లు మండల శాఖ అధ్యక్షులు జెల్ల యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ....రాజులకొత్తపల్లిలో పార్టీ నాయకులను, కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తామన్నారు. మాజీ జడ్పిటీసిఎచ్ వెంకటేశ్వర్లు, నాయకులు జిలుకర యాలాద్రి,దండంపల్లి సైదులు,ఎచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవల పట్ల ప్రజలు బేష్

నర్సింహులపేట,జూన్ 17, (ప్రభాతవార్త



మండలంలోని పెద్దనాగారం ఉమ్మడి గ్రామపంచాయతీ శివారు వస్రాం తండాకు చెందిన జాటోతు పూల్‌సింగ్ సోమవారం తన పొలం హద్దు విషయంలో గొడవపడి తీవ్రగాయాలై పోలీస్‌స్టేషన వచ్చి తనకు న్యాయం చేయాలని వచ్చిన పిటిషన్ దారుడు తీవ్రంగా రక్తస్రావం అవుతుండటంతో గమనించిన ఎడ్‌కానిస్టేబుల్ కృష్ణ పోలీసు విధులను పక్కనపెట్టి పూల్‌సింగ్‌కు పోలీస్‌స్టేషన్లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ ద్వార వైద్యసేవలు అందించడంతో మండల ప్రజలతోపాటు తోటి సిబ్బంది ఎస్సై కృష్ణ అభినందించారు.

## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

నర్సింహులపేట,జూన్ 17, (ప్రభాతవార్త



రైతులను రాజులుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు పల్ల మాలతిరెడ్డి అన్నారు. సోమవారం పెద్దనాగారం స్టేజీ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...సిఎం రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మెనిపెస్టో హామీల్లో బాగంగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ ఆగష్టు 15వ వరకు చేసితీరుతాడన్నారు.కాంగ్రెస్ పార్టీ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తుందన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్‌పండుగ

నర్సింహులపేట,జూన్ 17, (ప్రభాతవార్త

ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్‌ను సోమవారం మండలంలోని వివిద గ్రామాల్లో ప్రత్యేక పార్థనలతో ఘనంగా నిర్వహించుకున్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లీం ఈద్గాల వద్ద సామూహిక పార్థనలు నిర్వహించుకుని,అలాయి బలాయి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## హన్మాపురం, అనంతరం, తాజ్‌పూర్ గ్రామాల బిటి రోడ్డు మర్మతులు తక్షణమే చేపట్టాలి

### -సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ



భువనగిరి రూరల్,(ప్రభాతవార్త): హన్మాపురం, అనంతరం, తాజ్‌పూర్ గ్రామాల మధ్య ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం హన్మాపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మరమ్మతులు చేసి నూతన రోడ్డును వేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసింహ మాట్లాడుతూ.. హన్మాపూర్ మీదుగా అనంతరం నుండి బీబీనగర్, తాజాపూర్ నుండి బొమ్మలరామారం వివిధ గ్రామాలకు సంబంధించిన అనేకమంది ప్రయాణికులు, కార్మికులు, విద్యార్థులు, వృత్తిదారులు, రైతులు ప్రయాణం చేస్తు ఇబ్బందులు పడుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం అధికారులు పలుమార్లు రోడ్డు విషయంలో వారి దృష్టికి తీసుకుపోయిన గత నాలుగైదు సంవత్సరాలుగా గత ఎమ్మెల్యే కూడా రోడ్డు విషయంలో పట్టించుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును పరిశీలన చేసి గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డును వేయాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, సహాయ కార్యదర్శి బండి శ్రీను, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జూన్ 17 (ప్రభాతవార్త): స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరి గాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



గుండాల (ప్రభాతవార్త): మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామ సమీపంలోని ఈద్గాలో ముస్లింలు ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా రామారం, మాసాన్‌పల్లి, గంగాపురం, నూనెగూడెం, తురకలపోపురం, వంగాల, అంబాల గ్రామాల నుండి ముస్లింలు హాజరై ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సమాధుల వద్ద వివిధ రకాల పూలతో పాటు గులాబీ పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్, సదర్, పాషుద్దీన్, ఇమామ్ ఫెరోజ్, జిల్లా కోఆప్షన్ ఎండి. ఖలీల్, మండల కోఆప్షన్ ఎండి. షర్ఫుద్దీన్, అన్వర్, బురాన్, సిరాజ్, ఖుద్ బోద్దీన్, అబ్బాస్, యాకూబ్, ఇర్ఫాన్, జలీల్, గౌస్, ఆజాం, జహంగీర్, రిజ్వాన్, సఫాన్, అన్సర్, ఇస్మాయిల్, నమజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

### శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం

### -మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం



రాజాపేట (ప్రభాతవార్త): ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేట్‌లో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందు నుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుక్ శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఆడెపు శేఖర్, బల్ల దామోదర్, ఎక్కలదేవి సోమరాజు, భార్గవ్, రాంచంద్రన్, వినయ్ కుమార్, సాహిత్, చామకూర అరుణ, పరమేశ్వరి, బిర్రు శ్రీనివాసులు, పార్వతి, డాక్టర్ భోగ జ్ఞానేందర్, ఉప్పల రమేష్, నాళ్ల శేఖర్ తదితరులు ఉన్నారు.


## త్యాగానికి ప్రతీక్ బక్రీద్



వలిగొండ (ప్రభాతవార్త): త్యాగానికి ప్రతీకగా జరుపుకునే ఏకైక పండుగ బక్రీద్. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగలో బక్రీద్ ఒకటి. ఈద్-ఉల్-జుహా అని కూడా ఈ పండుగను పిలుస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం చివరి నెల హిజ్జ. ఈనెల 10వ రోజున బక్రీద్‌ను ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. అల్లాహ్ ఆజ్ఞను తూచా తప్పకుండా పాటించడమే ఈ పండుగ అర్థం. హజరత్ ఇబ్రహీం ఖలీలుల్లా తన కన్న కొడుకు ఇస్మాయిల్‌ను త్యజించడానికి సిద్ద పడ్డారు. హజరత్ ఇబ్రహీంకు తన 80వ ఏటా అల్లాహ్ సంతానాన్ని ప్రసాదిస్తారు. ఇస్మాయిల్ ఏడవ ఏట హజరత్ ఇబ్రహీం తన కుమారుడుని గొంతు కోయాలని కలలో అల్లాహ్ చెప్పదని తెలుపగా ఇస్మాయిల్ అందుకు అంగీకరించాడు. దీనికి అల్లాహ్ అజ్ఞగా భావించి ఇబ్రహీం తన కుమారుని గొంతు కోయడానికి సిద్ధం కాగా అస్థానంలో పొట్టేలు జంతువు ప్రత్యక్షం కాగా ఇది అల్లాహ్ వమిమ అని భావించి నాటి నుండి బక్రీద్ రోజున పొట్టేల్లును బలిఇచ్చి ఒక భాగం స్వతానికి, ఒక భాగం బంధువులకు, ఒక భాగం బీదవారికి పంచిపెట్టే ఆచారంగా భావించి ఆచరిస్తున్నారు. ఈ సోమవారం బక్రీద్ పండుగను వలిబాష గుట్ట వద్ద ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ డి.మహేందర్ లాల్ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోడ్రాయి పండుగ వేడుకలు

### హాజరైన ప్రముఖులు



మోటకొండూరు (ప్రభాతవార్త): మోటకొండూరు మండల కేంద్రంలో ఆదివారం మొదలైన బొడ్రాయి, పండుగ వేడుకలలో సోమవారం మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు, తుంగతుర్తి, నకిరెకల్, భువనగిరి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, వస్పరి శంకరయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, ఎంపీటీసీ బుగ్గ పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరుని రఘునాథరాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆడపడుచులు, మహిళలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయికి నీళ్లు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ముందుగా వేద పండితులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని హోమం నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమంలో పాల్గొన్న తనను కేసీఆర్ సన్మానించడం మరచిపోలేనిది

### –జాల గ్రామ తెలంగాణ ఉద్యమకారుడు ఠాగూర్ భగత్ సింగ్



రాజాపేట (ప్రభాతవార్త): తెలంగాన రాష్ట్ర ఏర్పాటులో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న తనకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్మానించడం మరచిపోలేని రోజు అని రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ భగత్ సింగ్ అన్నారు. సోమవారం ఆయన వివరాలు చెబుతూ ఫామ్ హౌస్‌కు వెళ్లిన తనను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసీఆర్‌ను కలవడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన పది సంవత్సరాల కల నెరవేరింది అన్నారు. తన ఒళ్ళు పులకరించి ఆనంద బాష్పాలు వచ్చాయని భగత్ సింగ్ చెప్పారు. తన రాజకీయ జీవితానికి గొప్ప రోజుగా ఆయన మాట్లాడుతూ.. తన ఆనందానికి హద్దులు లేవని, కేసీఆర్ సన్మానం జీవితంలో గుర్తుండే రోజుగా ఆయన తెలిపారు.

# నిరుద్యోగ యువతీ యువకులు
## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జాబ్ మేళాలో 58 కంపెనీలు హాజరు**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. సీతక్క**

**ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. ఈ సందర్భంగా ములుగు క్యాంప్ ఆఫీస్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ గార్డెన్ లో 58 కంపెనీలు విప్రో, ముథ్ డ్ గ్రూప్స్, అపోలో ఫార్మసీ, వరుణ్ మోటర్స్, నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్, వెట్రో సాఫ్టెక్ సొల్యూషన్స్, మెడ్ ప్లస్, ఎగ్జైట్ ఐ సొల్యూషన్స్, సేవన్ టెక్ ఐటి సొల్యూషన్స్, సేవన్ టెక్ ఐటి సొల్యూషన్, శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి 58 ప్రముఖ కంపెనీలు మెగా జాబ్ మేళా లో పాల్గొంటాయని సీతక్క తెలిపారు. విద్యార్హతలు 7వ తరగతి నుండి డిగ్రీతో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి, వారి విద్య అర్హతను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ములుగు నియోజకవర్గం, ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.



# సేవాదృక్పథంతో వైద్యాన్ని అందించాలి
**-మంత్రులు కొండా సురేఖ,సీతక్క**

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**
పేదలందరికి వైద్యులు వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో వైద్యం అందించేందుకు ముందుకు రావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివ్యులు శ్రీమతి కొండా సురేఖ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కలు అన్నారు. సోమవారం హనుమకొండ పద్మాక్షి గుట్టపై వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన బంధన్ అసుపత్రిని మంత్రులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని విదేశాలకు వెళ్లకుండా స్వంత ప్రాంతంలో ఉన్నత వర్గాలతో పాటు పేదలకు వైద్యం అందించాలన్న ఆశయంతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అందరికి అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశం చేసిన విధంగా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ వైద్యం అందించి రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌కు వెళ్లే అవకాశం లేకుండా వైద్యం అందించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌సింగ్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, డాక్టర్ కాశీప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లక్ష్మణ్, శ్రీవాని నవీన్‌రెడ్డి, ప్రియదర్శినిరెడ్డి, రమేష్‌గౌడ్, జయశ్రీగౌడ్, త్రినాథ్‌గౌడ్, మౌనగౌడ్‌లను మంత్రులు ఘనంగా సత్కరించారు.





# మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్లు

**వరంగల్ ప్రభాతవార్త:**
వరంగల్, హన్మకొండ జిల్లాలకు నూతన కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లు సత్య శారదా దేవి, ప్రావీణ్య సోమవారం హన్మకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెస్ట్ హౌస్‌కు చేరుకున్న మంత్రి సురేఖకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చ జరిగింది.



# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం..
**భారాస వదిలివెళ్లిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్నాం**
**ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
ఉద్యోగాల ప్రకటన, ఆసరా ఫెన్షన్లపై మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆరన చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఖండించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిమాటకు కట్టుబడి ఉన్నామని, భారాస వదిలివెళ్లిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్నామని వివరించారు. ఏపి సిఎం చంద్రబాబుని ఉదాహరణంగా తీసుకున్నారంటే హరీష్‌రావు పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందని వ్యాఖ్యానించారు. ఏపీ ప్రజల ఆలోచన కాదని, తెలంగాణ ప్రజలను ఆలోచనలను అమలు చేస్తామన్న శ్రీధర్‌బాబు త్వరలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని వెల్లడించారు. 12ఏండ్ల తర్వాత గ్రూప్-1 పరీక్ష కాంగ్రెస్ సర్కారు మాత్రమే నిర్వహించిందని గుర్తు చేశారు. ఆశావర్కర్ల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్‌రావుకు లేదని మంత్రి శ్రీధర్‌బాబు పునరుద్ఘాటించారు. పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందన్న మంత్రి శ్రీధర్‌బాబు శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని తెలిపారు. మతఘర్షణల వెనక ఎవరి హస్తం ఉన్న ఉక్కుపాదంతో అణచివేస్తామని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.



# రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం
**రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క**



**కురవి, జూన్17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నామని రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమ వారం మండలకేంద్రంలోని ఏకలవ్య విద్యాలయాన్ని ఎంపి బలరాంనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ లతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఐటి, ఐఐటిలో ర్యాంకులు సాధించిన హర్షిత, అంజలి, జమున, భద్రమ్మల, మహేశ్వరి లను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కళాశాలలో మరిన్ని వసతులు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని వారు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. అనంతరం మాజీ ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్‌గౌడ్ మంత్రికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సివో రాజ్యలక్ష్మి, శోభారాణి, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావు, నారాయణ రాజేంద్రకుమార్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి

**గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త**
మండలకేంద్రంలో నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు ఉద్యోగుల కుటుంబాల వారిని రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సోమవారం పరామర్శించారు.

ఈనెల 14నజమాయిల్ కర్రల లోడ్‌తో వెళుతున్న లారీ ఒకటి గూడూరు బస్టాండ్ సెంటర్‌లో బోల్తా కొట్టిన సంఘటనలో జమాయిల్ కర్రల కింద పడి మండలంలోని కొంగరగిద్ద గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ధనసరి పాపారావు, మచ్చర్ల గ్రామానికి చెందిన ఐటిడిఏ సిఆర్‌టి ఉపాధ్యాయుడు చుంచ దేవేందర్‌లు అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా మంత్రి సీతక్క మానుకోట జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి కొంగరగిద్ద గ్రామాన్ని సందర్శించి మృతుడు పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. తల్లిని, భార్యా పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పారు.

కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మచ్చర్ల గ్రామాన్ని సందర్శించిన మంత్రి మృతుడు దేవేందర్ ఇంటికి వెళ్లి అక్కడ కూడా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దేవేందర్ భార్యకు ఉద్యోగం విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గూడూరు మండల కేంద్రానికి చేరుకున్న మంత్రి సీతక్క తమ బంధువుల ఇంటి వద్ద (కొడుకు అత్తవారిల్లు) కొద్ది సేపు గడిపి కొత్తగూడ మండలానికి వెళ్లిపోయారు.

